ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HVJ 37

★★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 172

విజయవాడ, డిసెంబరు 24, 1975 బుధవారం

6 పేజీలు
25 పైసలు

122496

ఆంధ్రజ్యోతి పాఠకులకు
నూతన సంవత్సర ఉచిత కానుక !!!
మీ చిరునామా మాకు తెలిపితే, అందమైన "జీవ మార్గము" అనే పుస్తకాన్ని మీకు కానుకగా (మీకు పోస్టు ఖర్చులు కూడా లేకుండా) మేము ఉచితంగా పంపుతాము. ఈ రోజే మీ చిరునామా మాకు తెలుపండి.
ఫార్ కార్నర్స్, పోస్టు బాక్స్ 315, విజయవాడ-2.
FAR CORNERS

PHILIPS
ఫిలిప్స్ బల్బులు
సాదా బల్బులు, అర్జెంటా బల్బులు, సాదా ట్యూబులైట్లు, రిఫ్లెక్టా ట్యూబులు, డెకరేషన్ బల్బులు, రిఫ్లెక్టా బల్బులు, మెర్క్యురీ బల్బులు, బ్లిండెడ్ బల్బులు (చోక్ లేకుండా వెలిగేవి) హాలోజెన్ లాంపులు ఇంకా ఎన్నో రకాల బల్బులు.
డిస్ట్రిబ్యూటర్లు :
సోనోవిజన్, ఏలూరురోడ్, విజయవాడ-2.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీనాయకుడుగా శ్రీ ఎస్.సి. శుక్లా ఎన్నిక

నాలుగేళ్ళ తర్వాత తిరిగి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం



శ్రీ ఎస్. సి. శుక్లా

భోపాల్, డిసెంబరు 23— దాదాపు నాలుగు సంవత్సరాలపాటు రాజకీయంగా అజ్ఞాతంగా వున్న తర్వాత శ్రీ శ్యామ్ చరణ్ శుక్లా నేడు తిరిగి మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచరుపార్టీ నాయకునిగా ఎన్నికైనారు.

శ్రీ శ్యామచరణ్ శుక్లా నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ సత్యనారాయణసిన్హా ప్రమాణ స్వీకారం చేయించారు.

నేటి ఉదయం శ్రీ శుక్లా స్వగృహంలో జరిగిన పార్టీ సమావేశంలో పార్టీ నాయకత్వానికి శ్రీ శుక్లా పేరు ముఖ్యమంత్రి పదవినుంచి విరమిస్తున్న శ్రీ ఎస్. సి. సేథీ ప్రతిపాదింపగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనారు. 1972 జనవరి 29వ తేదీన మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ సమావేశం ఢిల్లీలో ప్రధాని ఇంటివద్ద జరిగింది.

శ్రీ వి. సి. సేథీ ప్రతిపాదనను వి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. శర్మ, శ్రీ గౌరమర్మ, చీఫ్‌విప్ శ్రీ కృష్ణపాల్ బలపరిచారు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి అజీజ్ ఇమామ్ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది.

కొత్త నాయకునిగా శ్రీ శుక్లా ఎన్నికైనట్లు శ్రీ ఇమామ్ ప్రకటించగానే పత్రికా హర్షధ్వానాలు చేశారు. ఈ సమావేశానికి శ్రీ ఎస్. వి. శుక్లా తమ్ముడు, కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా కూడా హాజరైనారు.

ప్రధాని ఇందిరాగాంధీ అభిప్రాయాలతో అనుగుణంగా మధ్యప్రదేశ్ లో నాయకత్వం మార్పు సుహృద్భావ వాతావరణంలో జరిగింది. శ్రీ వి. సి. సేథీ అన్నారు. ఇది మొత్తం దేశానికి ఆదర్శ ప్రాయం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

జీవిత విశేషాలు

మధ్యప్రదేశ్ లెజిస్లేచరు పార్టీ నాయకుడుగా తిరిగి ఎన్నికయిన శ్రీ ఎస్. వి. శుక్లాకు చిన్నతనం నుంచి రాజకీయాలతో సంబంధం వుంది. ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, ముఖ్యమంత్రిగా చాలా కాలం పనిచేసిన స్వర్గీయ పండిత్ రవిశంకర్ శుక్లాకు శ్రీ ఎస్. వి. శుక్లా అయిదవ కుమారుడు. శ్రీ శుక్లా 1927వ్ డిసెంబరు 27వ తేదీన రాయపూర్‌లో జన్మించారు.

శ్రీ శుక్లాకో రాయపూర్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. ఆ తర్వాత బెనారస్ హిందూ యూనివర్సిటీలో బి. ఎస్. సి. (టెక్నికల్) డిగ్రీ తీసుకున్నారు. విద్యార్థిగా ఆయన విద్యార్థి కాంగ్రెసులో చాలా సంవత్సరాలు పనిచేశారు.

1942 క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా శ్రీ శుక్లా స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొని, అజ్ఞాతవాసానికి వెళ్లారు. ఆతరువాత ఆయన నాగపూర్ యూనివర్సిటీలో లా డిగ్రీ తీసుకున్నారు.

శ్రీ శుక్లా జర్నలిస్టు కూడా. ఆయన రాయపూర్‌లోని ప్రముఖ హిందీ దినపత్రిక "మహాకోశల్" వ్యవస్థాపక సంపాదకుడు. ఆలిండియా వార్తా పత్రికల సంపాదకుల మహాసభలో శ్రీ శుక్లా ప్రముఖ సభ్యుడు.

1942 లో శ్రీ శుక్లా రాయపూరు జిల్లా కాంగ్రెసు కమిటీ సహాయ కార్యదర్శిగా పని చేశారు. 1954 లో మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యే వరకు ఆయన అదే పదవిలో వున్నారు.

1957 లో మొట్టమొదటిసారిగా మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికైనారు. అప్పటి నుంచి ఆయన శాసనసభ్యుడు. 1957 నుంచి కొద్దికాలం మినహా ఆయన ఎ. ఐ. సి. సి. సభ్యుడుగా వున్నారు.

1963లో మధ్యప్రదేశ్ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ చీఫ్‌విప్‌గా శుక్లా ఎన్నికైనారు. 1967లో మధ్యప్రదేశ్ ఇరిగేషన్ మంత్రిగా వున్నారు. 1969లో ముఖ్యమంత్రిగా ఎన్నికై 1972 జనవరి 29 వరకు ఆ పదవిలో వున్నారు.

ఈ మధ్యకాలంలో ఆయన కాంగ్రెసు పార్టీ వ్యవహారాలను నిర్వహించారు, విదేశాలలో కూడా పర్యటించారు.

శ్రీ శుక్లా రాయపూరు ఫ్లైయింగ్ క్లబ్ స్థాపించారు. ఆయనకు ప్రయివేట్ పైలట్ లైసెన్సు కూడా వుంది.

బొంబాయిలో ఆదాయం పన్ను అధికారుల దాడులు

50 లక్షల రూపాయల పత్రాల స్వాధీనం

బొంబాయి, డిసెంబరు 23— నగరంలోని ప్రముఖ వజ్రాల వర్తకుల నివాస గృహాలు, దుకాణాలపై ఆదాయం పన్ను అధికారులు నిన్న జరిపిన దాడిలో 50 లక్షల విలువచేసే వజ్రాలను స్వాధీనం చేసుకొన్నారు.

అధికారులు మొత్తం 17 మంది నివాస గృహాలు, దుకాణాలపై దాడులు జరిపారు.

వజ్రాలతో బాటు నగదు, చెండి పాత్రలు మొత్తం అయిదు లక్షల విలువ మేరకు ఎట్టుకొన్నారు. రూ. 50 వేల రూపాయల క్యాష్ బర్టిఫికెట్స్ స్వాధీనం చేసుకొన్నారు.

ఉయ్యూరు శాసనసభ్యుడు డాక్టర్ కె. రంగారావు మృతి

ఉయ్యూరు, డిసెంబరు 23— కృష్ణా జిల్లా ఉయ్యూరు నియోజకవర్గానికి చెందిన ఇండిపెండెంటు శాసనసభ్యులు డాక్టరు రంగారావు నేటి తెల్లవారుఝామున హఠాత్తుగా మృతిచెందారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు, స్వర్గీయ ఎ. సి. సుబ్బారెడ్డితో పనిహిత సంబంధాలు వుండేవి.

ఆయన వయసు సుమారు 65 సంవత్సరాలు. భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు వున్నారు.

ఉయ్యూరు పంచాయతీ సర్పంచ్‌గా శ్రీ రంగారావు రెండుసార్లు వ్యవహరించి, పట్టణం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

ఈ ప్రాంతంలో సుప్రసిద్ధ వైద్యుడుగా శ్రీ రంగారావు గణుతి కెక్కారు. వెక్కువమంది పేదలకు ఉచితంగా వైద్యం చేసేవారు.

కె. వి. పి. సంస్థ వైద్యుడుగా ఆయన దాదాపు కాలం పని చేశారు.

సహృదయుడుగా, పబ్లిక్‌గా కీర్తి గడించిన డాక్టరు రంగారావుకు ఈ ప్రాంతంలో చాలా సాంఘిక, సాంస్కృతిక, ప్రజాహిత సంస్థలతో సంబంధం వున్నది.

ఆయన చాల కాలంగా 'ఉయ్యూరు 'ఫ్రాంకెటీస్' బ్యాండులతో పాటు పడుతున్నారు. స్వర్గీయ అన్నపూర్ణయ్య లేదా వెంకటరావు అనే పేరు కలిగిన ఒక వ్యక్తి ఆ బ్యాండులో పనిచేస్తున్నారు. ఆయన ఇప్పుడు ఎక్కడ వున్నారో తెలియదు.

డాక్టరు రంగారావు ఉయ్యూరు పరిసర గ్రామాల ప్రజలకు కడదాకా మూడు పనాథులుగా సేవ చేస్తున్నారు. తద్వారా ఆయన ప్రజల అభిమానాలను పూరగొన్న వ్యక్తి.

1974 మే నెలలో ఉయ్యూరు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో డాక్టరు రావు పోటీచేసి విజయం సాధించారు.

శ్రీ జలగం వెంగళరావు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీబాధ్యతలను స్వీకరించిన తరువాత రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికలలో ఉయ్యూరు నియోజకవర్గంలో మాత్రమే కాంగ్రెసేతర అభ్యర్థి పరాజయుడయ్యారు. మిగిలిన అసెంబ్లీ ఉపఎన్నికలలో కాంగ్రెసు విజయాన్ని సాధించింది.

ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కొత్తపల్లి వెంకటరత్నం మృతితరువాత ఉయ్యూరు నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైనదని అనిపించింది. ఈ ఉప ఎన్నికలో డాక్టరు రంగారావు శ్రీ కొత్తపల్లి వెంకటరత్నం కుమారుడు శ్రీ కె. వి. అప్పారావుకు టికెట్ ఇచ్చినట్లయితే కాంగ్రెసు పోటీ పెట్టదని తన సంకల్పాన్ తెలియచేసింది.

(మిగతా 8 వ కాలంలో)

విజయవాడలో సిటీబస్ డీకొని వృద్ధుని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 23 — నేటి మధ్యాహ్నం సుమారు 12-40 గంటల ప్రాంతంలో ఇక్కడి లబ్బీపేటలోని ప్రభుత్వ వసతుల అనువత్రి సమీపంలో జరిగిన సిటీబస్ ప్రమాదంలో ఒక వృద్ధుడు మరణించారు.

అతని వయసు సుమారు 80 ఎళ్ళు వుంటుంది. సిటీబస్ ప్రయివరును పోలీసులు కస్టడీలోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆరబ్ ఎమిరేట్స్ నుంచి పుడి పెట్రోల్ దిగుమతి

1976లో కూడా కొనసాగింపుకు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 23— యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి 1976లో కూడా పుడి పెట్రోల్ దిగుమతి చేసుకోవాలని ఇండియా కోరుకున్నది.

1975లో ఇండియాకు పది లక్షల టన్నుల పుడి పెట్రోల్ దిగుమతి చేసుకోవడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తన సంసిద్ధతను తెలియచేసింది.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పెట్రోలియం శాఖ మంత్రి మేజర్ జనరల్ మహమ్మద్ అలీ మటాయిలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రపతి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహమ్మద్ చేసిన ప్రసంగాన్ని కేంద్ర మంత్రి వర్గం విన్నది. ఆలోచించింది.

శ్రీరామచంద్రునికి వడ్డీ కానులవాని నోటీసు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

భద్రాచలం, డిసెంబరు 23— దక్షిణాదిలో అత్యంత వంపున్న దైన తిరుపతిలో వెలసిన వెంకటేశ్వరస్వామి, తన కంటె పిన్న సంపదలలో తక్కువవాడైన భద్రాచల దేవుడు శ్రీ రామచంద్రమూర్తికి లాయర్ నోటీసు పంపాడు.

దేవునికి కూడా తన అగ్రాసనము దిబ్బు కావాలి కదా! కనుక వంతుని తృప్తి పరచడానికి అయినను ధాన్యవంతునిగా చేయడానికి, అదున నిత్యనైవేద్యాలకు తప్పులు వానుకలు ఇస్తూ వుంటారు.

భద్రాచల దేవస్థానం రెండు సంవత్సరాల క్రితం ఆరు లక్షల రూపాయలు ఋణం చేసింది. ఇప్పటికి వడ్డీతో సహా ఎనిమిది లక్షలైంది. ఋణం ఇంతవరకు తీరలేదు.

బాకీ వసూలుకు తిరుపతి తిరుపతి దేవస్థానం లీగల్ నోటీసు పంపింది.

రాష్ట్రపతి ప్రసంగం: కేంద్ర మంత్రివర్గంచే ఖరారు

న్యూఢిల్లీ, డిసెంబరు 23— మూడు గంటల సేపు పిన్న జరిగిన సమావేశంలో పబ్లిక్ సెక్టరు అయినవి లేదిన పార్టు పెంటు ఉపయోగ నిధి సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహమ్మద్ చేసే ప్రసంగాన్ని కేంద్ర మంత్రి వర్గం పరిశీలించి ఆమోదించింది.

విజయవాడలో జరిగిన తృతీయ ఆంధ్రప్రదేశ్ మాస్టర్ ప్రింటర్స్ మహాసభలో ప్రసంగిస్తున్న విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు

"పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో షరతుల తొలగింపు

రాష్ట్ర విద్యుత్ బోర్డుకు ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

భద్రాచలం, డిసెంబరు 23— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఖమ్మం జిల్లాలో మూడవరోజు పర్యటన సందర్భంగా అశ్వారావుపేటలో 70 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన విద్యుత్ సబ్-స్టేషన్‌కు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఇది 33 కిలోవాట్ (కె. వి. డబ్ల్యు) సబ్-స్టేషన్. అశ్వారావుపేట ప్రాంతంలోని, గిరిజన బ్లాక్‌లలో సుమారు 54 గ్రామాలకు ఈ సబ్ స్టేషన్ విద్యుత్శక్తి సరఫరా చేస్తుంది.

కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం ప్రకారం ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. ఈ ప్రాంతంలో పుష్కలంగా వుంటుందని అంటున్న భూగర్భజలాన్ని ఉపయోగంలోకి తీసుకురావడం ద్వారా ఆహార ధాన్యాలు ఇతోధికంగా పండించే కృషిలో కర్షకులకు విద్యుచ్ఛక్తి సహాయపడుతుందని ఆ సందర్భంగా ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి అన్నారు. భూగర్భజలాన్ని ఉపయోగించుకొనవలసిందిగా ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ, విద్యుచ్ఛక్తిని ఉపయోగించుకోవాలని అభిలషించే కర్షకులు, పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి అయ్యే ఖర్చులో 20 శాతం చెల్లించాలనే షరతును తొలగించే పంగతిని విద్యుత్ మండలి పరిశీలించాలని సూచించారు.

విద్యుత్ మండలికి ఈ డబ్బు చెల్లించలేకపోయిన కారణాన, పంపుసెట్లకి భూమి తనఖా బ్యాంకుల వద్ద అప్పులు తీసుకొన్న పెక్కుమంది కర్షకులు పంపు సెట్లను అమర్చుకొనజాలక పోతున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అనకాపాలెం సబ్‌స్టేషన్ త్వరలో ఏర్పాటవుతుందని ఆయన చెప్పారు. విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్ర విద్యుత్ మండలి చెయిర్మన్ శ్రీ నార్ల శాంతారావు స్వాగతం చెప్పారు.

ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధికి మూడు లక్షల రూపాయలకు చెక్కును విద్యుత్ మండలి ఉద్యోగులు ముఖ్యమంత్రికి ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు శ్రీ భట్టం శ్రీరామమూర్తి, శ్రీ అనం వెంకటరెడ్డి, శ్రీ పాగి సూర్యనారాయణ రాజు కూడా సభకు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఏజెన్సీ ప్రాంతంలో దర్శనమయిన అడవులలో ఎనిమిది కిలోమీటర్లు ప్రయాణంచేసి, చోడవరం గ్రామం వెళ్ళి అక్కడ అరులక్షల రూపాయల ఖర్చుతో నిర్మింపనున్న ఇరిగేషన్ చెరువుకు శంకుస్థాపన చేశారు.

మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి సభకు అధ్యక్షతవహించారు. నిర్మాణం పూర్తి అయితే ఈ చెరువు సుమారు 250 ఎకరాలకు నీరు సరఫరా చేస్తుంది.

గిరిజన ప్రాంతంలోని సుమారు 103 గ్రామాలకు (కనవలం, వర రామచంద్రపురం ప్రాంతాలలో) విద్యుత్‌సప్లయి చేసే "క్లస్టరు ఎలక్ట్రిఫికేషన్" పథకానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకానికి ఇరవై లక్షల రూపాయలు ఖర్చయింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఈ సంవత్సరం అడవంగా 250 గ్రామాల విద్యుదీకరణ జరిగిందని అన్నారు.

రాష్ట్ర విద్యుత్ మండలి చెయిర్మన్ శ్రీ నార్ల శాంతారావు స్వాగతం చెప్పారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి సభకు అధ్యక్షతవహించారు.

లోకంతీరు

"మరీ చలిగా వుంటోంది. తమ పాత స్వెట్టర్ ఒకటి దయచేయించండి బాబూ!"

గెరిల్లాల నిర్బంధం నుంచి ఒపెక్ మంత్రుల విడుదల

వియన్నా, డిసెంబరు 23— వియన్నాలోని ఒపెక్ కార్యాలయంపై దాడి జరిపి పెట్రోలియం ఎగుమతి దేశాల మంత్రులను, సభ్యులను ఒపెక్ అధికారులను నిర్బంధించిన, ఆస్ట్రేలియా ప్రభుత్వం సమకూర్చిన విమానంలో అయిదుదేశాల గెరిల్లాలు నిర్బంధితులందరిని అల్జీర్స్‌లో విడుదల చేశారని ఆస్ట్రేలియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

గెరిల్లాలు తమ ఆయుధాలను అప్పగించి లొంగిపోయారని, ప్రస్తుతం అల్జీర్స్ సమావేశాలలోని ప్రత్యేక గదిలో వారిని వుంచారని ఆ ప్రకటన పేర్కొంటున్నది.

అయిదుగురు గెరిల్లాలు ఆదివారం వియన్నాలోని ఒపెక్ కార్యాలయంపై దాడి జరిపి పెట్రోలియం ఎగుమతి దేశాల మంత్రులను, ఒపెక్ అధికారులను నిర్బంధించారు.

నిర్బంధితులలో సహా విమానాశ్రయానికి వియన్నా దేరడానికి ముందే వారిలో కొందరిని గెరిల్లాలు విడుదల చేశారు.

నిర్బంధితులైన మంత్రులను వారివారి దేశాల రాజధానులకు వెళ్ళి విడుదలచేయాలని తొలుత సంకల్పించిన గెరిల్లాలు, తదుపరి అల్జీర్సు చేరిన తర్వాత తమ నిర్ణయం మార్చుకొన్నట్టు కనిపిస్తున్నది.

పాలస్తీనా ప్రజల హక్కులను తిరిగి సాధించడానికి అయిల్‌ను అయుధంగా ఉపయోగించడంలో పెట్రోలియం ఎగుమతి దేశాల వైఖల్యం కారణంగా తామీ చర్య జరిపినట్టు గెరిల్లాలు ప్రకటించారు.

సీనాయ్ విషయంలో ఇజ్రాయిల్‌తో ఒప్పందం కుదుర్చుకొన్నందుకై ఈజిప్టు ప్రకటించింది.

లెబనాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం జియోనిస్టుల లక్ష్యం సాధనకు ఉద్దేశించిన హత్యాకాండగా ఈ ప్రకటన పేర్కొన్నది.

ఈ దాడి జరిపిన అయిదుగురిలో నలుగురు పాలస్తీనా జాతీయులు, ఒక మహిళ, ఒక జర్మన్ జాతీయుడు ఉన్నారు. "కార్లోస్" అనే గుప్తనామం కల వ్యక్తి వారికి నాయకత్వం వహిస్తున్నారు. అతను ఏ జాతీయుడో తెలియడం లేదు. వారిలో జర్మన్ పెట్రరిస్టు హేత్రి గాయపడ్డారు. అతడిని అల్జీరియాలో ఆసుపత్రిలో చేర్చారు.

ఈ జిప్సు ఖండన

ఈ దాడి "దాడ్యతారహితమైనదిగా, అరబ్ ప్రయోజనాలకు హానికరమైనది" అని ఈజిప్టు ప్రభుత్వం ఖండించింది.

సమితి సమావేశానికి వెనిజులా, కొలంబియా విజ్ఞప్తి

కోరకాస్: "నానాటికి పెరిగిపోతున్న భద్రతారాహిత్యాన్ని" దర్శించడానికి, "పెట్రరిస్టు దుర్యలను నిరోధించడానికి కఠిన చర్యలు గైకొనడానికై "ఒప్పందాన్ని ఆమోదించే విధి తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశానికై ప్రతిపాదించాలని వెనిజులా, కొలంబియా అంగీకరించాయి.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి వాల్డెమ్ కూడా ఈ పెట్రరిస్టు చర్యను ఖండించారు.

ఈ ఏడాది విద్యుదుత్పాదన 2 వేల మెగావాట్లు హెచ్చింపు

మద్రాసు, డిసెంబరు 23— దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదన ఈ సంవత్సరం 2000 నుంచి 2800 మెగావాట్ల మేరకు పెరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ గత సంవత్సరం ఈ పెరుగుదల 1700 మెగావాట్లని వివరించారు.

ప్రాధాన్యతల వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు విద్యుచ్ఛక్తి లోటు వుండనవసరం లేదని, ఈ విషయంలో పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని ఆయన అన్నారు.

ఇంధన విద్యుచ్ఛక్తిని గరిష్ఠ పరిమితి మేరకు ఉపయోగించడం, థర్మల్ కేంద్రాలను పూర్తి పరిమితి మేరకు పెంపొందించడం, కొరత ఏర్పడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి అందిలికి ఏర్పాట్లు చేయడానికి ప్రాధాన్యత తలపెట్టనున్నారు.

కొన్ని ప్రాంతాలలో కొరత నెదుర్కొనడానికి కొన్ని సమయాలలో రేవు లింగ్ ప్రవేశపెట్టడం అవసరం కావచ్చునని ఆయన అన్నారు.

సౌరశక్తి వినియోగంపై ప్రయోగాల పునరుద్ధరణ ఆవశ్యకత: శాస్త్రవేత్తలకు ప్రధాని సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 23—సౌరశక్తిని దైనందిన జీవనావసరాలకు వినియోగించేందుకై ప్రయోగాలను తిరిగి ప్రారంభించవలసిందిగా శాస్త్రవేత్తలకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు సూచించారు.

నేషనల్ ఫిజికల్ లేబొరేటరీలోత్సవాలను ప్రారంభిస్తూ, ఆయన దేశానికి అపారంగా వున్న వనరులలో సౌరశక్తి వ్యూహాత్మకమైనదిని, ప్రయత్నపు ఇంధన సంక్షోభం దృష్ట్యా ఈ ప్రయోగం అవశ్యకత ఇనుమడించిందని ప్రధాని అన్నారు.

సౌరశక్తి ఉపయోగాలపై కొన్ని సంవత్సరాల క్రితం పరిశోధనలు చేపట్టినప్పుడు దాని పరంపరలోనిదానని, అప్పట్లో బహుశా సమర్థనంగా పరీక్షించకుండానే పరిశోధనా ఫలితాలను ప్రకటించడం, తీవ్ర విమర్శనలను గురికావడం అంతటితో ఆ పరిశోధనలను త్యజించడం జరిగి వుంటుందని ప్రధాని అన్నారు.

ఓటమిని అంగీకరించడం తలపెట్టిన ధైర్యాన్ని విడిచిపెట్టడం, శాస్త్రీయ దృక్పథానికి విరుద్ధమని, జాతి ప్రయోజనానికి ఆ ప్రయోగాలను తిరిగి ప్రారంభించడం అవశ్యకమని ప్రధాని అన్నారు.

ఇరవైరెండు తెలియని కొత్త విషయాలను కనుగొనే క్రమంలో శాస్త్రవేత్తలమని గుర్తు కావాలని, అని ఉత్సాహం చెప్పారు. ఆ దేశానికి పైగా ఇతేజరి బాలిక, దాని సమస్యలను ఎదుర్కొంటుంది దానికి దీటైనకొలది ఎదుర్కొనే వనరులలో ఎలిశాలను సాధించే కొత్త పద్ధతులను చూపడానికి శాస్త్ర విజ్ఞాన రంగంలో నాయకత్వం వహించవలసిందిగా దేశానికి అవసరమని ప్రధాని అన్నారు.

దేశంలో విద్య, శాస్త్ర విజ్ఞాన సంస్థలను "సమస్త దేశాలలో ప్రస్తుతం వున్న సంస్థలకు అనుకరణగా" తయారుచేస్తున్నప్పటికీ, ఎన్నో పద్ధతులు ఏకారం రూపొందించడం జరుగుతున్నవని. ఎల్లప్పుడు పరిశోధనలలో వున్నది గ్రహించినవే అభిప్రాయం అనవసరమని ప్రధాని అన్నారు.

ఒకదేశ సంస్కృతులు, విదేశాలనుంచి సహాయం కొనసాగుతున్నదని అమె అన్నారు.

"శాస్త్ర విజ్ఞానం అంతర్జాతీయమైనదే అయినా, కొందరు శాస్త్రవేత్తలైనా జాతీయులుగా ఉండడం అవసరం. మన కేవిధమైన దురభిమానం అవసరం లేదు "తత్వయ నా, ఉన్నయినా దేశం" అనే భావనను మనం ప్రోత్సహించాలి. దారిద్ర్యాన్ని గురించి మన ప్రజలు సిగ్గుపడరాదని, అది మన స్వకీయతలను ఒక సమస్యగా ఎరిగి దాని ప్రధాని అన్నారు.

ప్రధాని కృత్రిమ పట్టాల బయోగ్రాఫరు

సమీప భవిష్యత్ లేబొరేటరీలో తయారైన ఆరు కృత్రిమ వజ్రాల పెట్టను ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఎ. ఆర్. వర్మ ప్రధానికి బహూకరించారు.

మంగళగిరిలో హత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, డిసెంబరు 23—గుంటూరు జిల్లా మంగళగిరి బస్సు స్టాండులో పిన్న ఉపయం నాగేశ్వరరావు అనే వ్యక్తి షేక్ సర్దార్ అనే వ్యక్తి మైదసు మంగరి కత్తితో కోయగా, కొన ఊపిరితో అతనిని గుంటూరులోని ప్రభుత్వం ఆస్పత్రిలో చేర్చిన పిదప నేటి ఉదయం మరణించాడు.

నాగేశ్వరరావు స్థానికంగా ఒక హోటల్‌లో పనిచేస్తుడు. హత్యానంతరం అతను పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళిలొంగిపోయాడు.

షేక్ సర్దార్ బస్సుస్టాండులో పేదు కొనుగోలు అమ్ముకుని జీవించే వ్యక్తి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

(2వ కాలం తరువాయి)

శాసనసభా కార్యకలాపాలలో, అనేక సందర్భాలలో పూర్తిగా సహకరిస్తూ ప్రజల యెడల అపారమైన శ్రీ కనకమేడల రంగారావు ఆకస్మిక మరణవార్త ఎంతో విచారం కలిగించిందని శాసనసభ్యులు ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేమూరపల్లి శ్రీకృష్ణ నేడు ఒక సంతాప ప్రకటన చేశారు.

శాసనసభ్యుడు శ్రీ కె. రంగారావు ఆకస్మిక మరణం తమను దిగ్భ్రాంతులను చేసిందని, డాక్టరుగా, ప్రజానాయకుడుగా అయిన వేలను ప్రస్తుతిస్తూ పర్వతనేని సూర్యనారాయణ, వెంకటరావు, ఆకస్మికమైన దాక్షిణ్యరావు (శాసనసభ్యులు), పాలకుగు వెంకట్రావు (ఎం. ఎల్. సి) కాకాని వెంకటరత్నం (ఎం. ఎల్. ఎ) ఉయ్యూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాని రామ మోహనరావు సంతాపంగా ఒక సంతాప ప్రకటన చేశారు.

అంగోలాకు క్యూబా సైనిక సహాయం కొనసాగింపు

ప్రధాని కాస్ట్రో ప్రకటన

మియామి, డిసెంబరు 23— అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ పదవిలోనున్నప్పటికీ కూడా అంగోలా పక్షపాతులకు తమ సైనిక సహాయం కొనసాగిస్తుంటామని క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో నిన్న ఇక్కడి ప్రకటించారు.

15వ సంవత్సరాలుగా సాగుతూ వచ్చిన పోరాటాన్ని పరిష్కారం చేసుకోవాలంటే అంగోలాకు సైనిక సహాయం మానుకోవాలని అమెరికా కోరుతున్నదని, అలా అయిన పక్షంలో అమెరికాతో ఏ విధమైన సంబంధాలు ఎన్నటికీ అవసరం లేదని క్యూబా కమ్యూనిస్టువార్షిక మహాసభలో అమన స్పష్టంచేశారు.

ఈ సందర్భాన్ని ఇట్టిదిగా మహాసభ కీర్తిస్తూ అమోదించింది.

1975 డిసెంబరు 24 బుధవారం	1975 డిసెంబరు 25 గురువారం
శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర బహుళ పక్షి: ఉ॥11-25 తర్వాత: రా॥ 10-18 వ: ఉ॥ 7-11 నుంచి 8-42 వరకు మరల తె॥ 5-05 నుంచి	శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర బ॥ పంచమి: ఉ॥ 9-24 ఉత్తర: రా॥ 8-56 వ: రే॥ వ: ఉ॥6-25: మరల తె॥4-52 నుంచి6-32వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

చెరకు రైతుల సాధక బాధకాలు

మన రాష్ట్రంలోని ముఖ్యమైన పంటలలో చెరకు ఒకటి. చెరకు సాగులో ఎన్నో ఇబ్బందులు వున్నప్పటికీ, ఉత్పత్తి చేసిన చెరకును మార్కెట్టుకు పంపడంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసివచ్చినప్పటికీ, చెరకు పంట లాభసాటి కావడంవల్ల చాలా మంది రైతులు ఇటీవల చెరకు తోటలు వేయడం పట్ల అధికాధికంగా ఆసక్తి చూపుతూ వచ్చారు.

ప్రస్తుతం సుమారు 104 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుండగా, దానిలో 30 శాతం చక్కెర మిల్లులకు, ఒక శాతం ఖండ సారి మిల్లులకు, 58 శాతం పైగా బెల్లం తయారీకి వినియోగిస్తున్నారు.

నానాటికి పెరుగుతున్న చక్కెర, బెల్లం అవసరాలను దృష్టిలో పెట్టుకుని, చెరకు ఉత్పత్తిని మరింతగా పెంచాలని నిశ్చయించినట్టు మొన్న మంగళగిరిలో జరిగిన రాష్ట్ర బెల్లం చెరకు ఉత్పత్తిదార్ల మహాసభలో ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వెల్లడించారు.

బెల్లం చెరకు సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతున్నమాట నిజమే; అది పెరగవలసిన అవసరం వున్నమాటకూడా నిజమే అయితే, తమ కష్టనిష్ఠురాలను గట్టిగా చెప్పుకొనడానికి తగిన యంత్రాంగం లేని ఈ రైతులు ఎన్నో చిక్కులను ఎదుర్కొంటున్నారు.

నిజానికి, బెల్లం ఉత్పత్తి ఒక విధమైన కుటీర పరిశ్రమవంటిది. చక్కెర మిల్లుల వలె దానికి బారీ యంత్రాల అవసరం లేదు. చెరకు రసాన్ని తీయడానికి ఉపయోగించే "క్రషర్"లు మాత్రమే బెల్లం పరిశ్రమలోని యంత్రం. ప్రభుత్వంనుంచి లైసెన్సు లేనిదే ఈ "క్రషర్"ను ఉపయోగించడానికి వీలు లేదు. ఈ "క్రషర్"ల లైసెన్సులు రైతులకివ్వరాదని చక్కెర మిల్లులవారి ఒత్తిడి. ఇందువల్ల, "క్రషర్"ల లైసెన్సుల సంపాదనకు బెల్లం ఉత్పత్తిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. "క్రషర్"ల లైసెన్సు పద్ధతిని రద్దుచేసి, బెల్లం స్వేచ్ఛగా ఉత్పత్తి చేయడానికి అవకాశం కల్పించాలని రైతులు వెలిబుచ్చుతున్న కోరిక పరిశీలించదగింది.

పోతే, బెల్లం ఉత్పత్తిదార్ల పైనే ప్రభుత్వం ఇప్పుడు అరు శాతం పన్ను విధిస్తున్నది. ఇది సమంజసం కాదని, బెల్లం విక్రయ స్థానంలోనే దానిపై పన్ను విధించాలని రైతులు కోరుతున్నారు. ఈ ప్రతిపాదన మొన్న మంగళగిరి మహాసభలో ఆర్థిక మంత్రి పేర్కొన్నట్టు—సానుభూతితో పరిశీలించదగింది.

అదే విధంగా చెరకు సాగు బడి వ్యయం పెరిగిపోయినందున, చెరకు కనీసపు ధరను టన్ను 150 రూపాయలుగా నిర్ణయించాలని, చెరకు రైతులకు కొన్ని ఫ్యాక్టరీలు విపరీతంగా బకాయిలు పడకుండా వారికి రక్షణ కల్పించాలని, అలాంటి బకాయిలపై రైతులకు పట్టీ పచ్చేటట్టు ప్రభుత్వం చూడాలని మంగళగిరి మహాసభలో చేసిన తీర్మానాలు కూడా న్యాయసమ్మతమైనవే.

చెరకు సాగు విస్తృతికి పథకాలు వేస్తున్న ప్రభుత్వం—ఆ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా వారికి సంతృప్తికరంగా పరిష్కరించినప్పుడే ఆ పథకాలు అమలుజరగగడమైనా, అవి సత్ఫలితాలు యివ్వగలమైనా.

28 వ తేదీన కాంగ్రెసు 90 వ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 23— కాంగ్రెసుపార్టీ అవతరించి ఈనెల 28 వ తేదీనాటికి 90 సంవత్సరాలు పూర్తి అవుతుంది.

తొలికొత్సవం నిర్వహణకు పార్టీ ఇప్పుడు కమిటీ విస్తృత కార్యక్రమాన్ని రూపొందించింది.

ఇన్ని సంవత్సరాలనుంచి కాంగ్రెసు పార్టీ చేసిన పోరాటం గురించి కరపత్రాలు ప్రచురించి పంచిపెట్టడం, ఆ పార్టీ సంగీత కార్యక్రమాలు రాజధాని నగరంలోనే కాక, 75 వ ఫిబ్రవరి నెల జరిగే బండిపురిలో ఫొటోఎగ్జిబిషన్ జరుగుతుంది.

సంక్షుప్త వార్తలు

అమెరికా విదేశీ సహాయం బిల్లు

వాషింగ్టన్, డిసెంబరు 23— రానున్న రెండేళ్ళ కాలంలో 310 కోట్ల డాలర్ల మేరకు విదేశాలకు సహాయం చేయడానికి ఉద్దేశించిన బిల్లుపై ప్రెసిడెంట్ ఫోర్డు సంతకం చేశారు. ప్రపంచంలో అతి పేదదేశాలకు సహాయం చేయడానికి ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

క్యూబా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా కాస్ట్రో

హవానా, డిసెంబరు 23— క్యూబన్ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శిగా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో తిరిగి ఎన్నికైనారు. కాస్ట్రో సోదరుడు రావుల్ కాస్ట్రో ద్వితీయ కార్యదర్శి పదవికి ఎన్నికైనారు. రావుల్ కాస్ట్రో ఉప ప్రధాని కూడా.

సిరియా ప్రెసిడెంట్‌తో ప్రధాని కరామీ చర్చలు

డమాస్కస్, డిసెంబరు 23 — లెబనాన్‌లో అంతర్యుద్ధానికి స్వస్తిచెప్పడానికై కొనవలసిన చర్యలు గురించి లెబనాన్ ప్రధాని రషీద్ కరామీ నిన్న సిరియా ప్రెసిడెంట్ హఫీజ్ అసాద్‌తో చర్చలు జరిపారు.

చెక్-ఆఫ్ఘనిస్థాన్ వాణిజ్యం ఒప్పందం

ప్రాగ్, డిసెంబరు 23— చెకోస్లోవాకియా, ఆఫ్ఘనిస్థాన్‌లు నిన్న ఒక వాణిజ్య ఒప్పందం పై సంతకాలు చేసినట్టు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది. ఈ ఒప్పందం పరిధిలో రెండు దేశాల మధ్య వాణిజ్యం వచ్చే ఏడాది 13 శాతం పెరుగుతుంది.

అమెరికాలో గోధుమ ఉత్పత్తి

వాషింగ్టన్, డిసెంబరు 23—1976లో అమెరికాలో గోధుమ ఉత్పత్తి 150 కోట్ల బుషెల్స్‌కు కొద్దిగా తగ్గవచ్చునని అంచనా వేశారు. 1975 లో గోధుమ పంటకంటె ఇది కొమ్మిది శాతం తక్కువని వ్యవసాయశాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఉద్రిక్త సడలింపుకు చర్యలు : గ్రోమికో వివరణ

మాస్కో, డిసెంబరు 23—యూరప్‌లోగాని ప్రపంచంలో మరెక్కడైనాకాని ఉద్రిక్త సడలింపుకు సోవియెట్ యూనియన్ కాయకల్పకు కృషి చేయుచున్నదని విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నిన్న రాత్రి చెప్పారు.

కాపు సారా తాగగా ఎనిమిది మంది మృతి

సేలం, డిసెంబరు 23— ఇక్కడకు 50 కిలో మీటర్ల దూరంలోవున్న సంతారీ పట్టణంలోని పల్లక్కల్పాలయం గ్రామములో నిన్న పాయంత్రం కాపు సారా త్రాగిన ఎనిమిదిమంది మరణించినట్టు పోలీసు వర్గాలవారు తెలియజేశారు.

ఇడ్లీలో పౌష్టిక ఆహార శక్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 23— పిండిని మైక్రోవేవ్‌లు ఉపయోగించడంద్వారా పులియబెట్టి ఇడ్లీ సృష్టించిన ఆహారంగా తయారు చేయవచ్చు

పై కోట్సులోని ఎంజైములు వల్ల ఇడ్లీలోని మాంసకృతుల బలం పెరుగుతుంది. ఇందులు అదనంగా ఇర్రు ఏమీ వుండవు. రుచిగాని, పరిమళంగాని మారదు

మాంసకృత్తులు. కృత్రిమమన్ను తేలికగా జెడిపోయే ఆహార పదార్థాలు మన్నుగుణాలని తయారు చేయడానికి చుదుకైన మైక్రోవేవ్‌ను ఉపయోగించవచ్చునని సమితి పైశ్రామిక సంస్థ ప్రచురించిన వ్యాసాలవల్ల తెలుస్తున్నది.

పి. జి. తరగతులలో బోధనా భాష— కొన్ని ముఖ్య సూచనలు

ఇప్పుడు మన రాష్ట్రంలో విద్యాబోధన డిగ్రీ స్థాయి వరకు మాతృభాషలోనే జరుగుతోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు కూడా తెలుగులోనే జరుపబడతాయని, ప్రస్తుతానికి ఇది హిస్టరీ. పొలిటిక్సులకు మాత్రమే పరిమితమౌతాయని విద్యామంత్రి ఈ సభ్యునే తెలియజేశారు.

ఈ విషయం విద్యార్థులలోను, అధ్యాపకులలోను కొంత భయాందోళనలకు దారి తీసినట్లు వింటున్నాం. అనేక పత్రికలు కూడా దీనివల్ల రానున్న సమస్యలను గురించి విన్నవిప్రాయాలు వెలిబుచ్చడం, ప్రభుత్వాన్ని తొందరపాటు తగదని హెచ్చరించడం కూడా జరిగింది.

ఇంత ముఖ్యమైన విషయం గురించి నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం విద్యావేత్తలతో, నిపుణులతో సంప్రదించి చర్చలు జరిపి వుంటుంది కనుక, అందరు చెప్పే సాధక బాధకాలన్నింటిని పరిశీలించడం జరిగే వుంటుంది కనుక, ఇక దాని మంచిచెడ్డల గురించి వ్యర్థ వాదాలయినవి చేయకుండా ఈ తీసుకున్న నిర్ణయం సక్రమంగా జరిగి సత్ఫలితాలను పొందడానికి కావలసిన కొన్ని ముఖ్య విషయాలను గురించి ఆలోచించడం సముచితం

మొదట ఇంటర్మీడియట్‌కి, తదుపరి డిగ్రీ స్థాయికి క్రమేణా తెలుగు బోధనాభాషగా ప్రవేశపెట్టినప్పుడు ఎంతో ఆందోళన చెందారేగింది. ఇంగ్లీషు మీడియంలో సీటు దొరక్కనో, దానికి కావలసినంత డబ్బు యివ్వలేకనోపడం వల్లనో తమ పిల్లలను తెలుగు మీడియంలో చేర్పించారే కాని, ఏ తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా ఆ పని చేయలేదు. కారణం — వారికి మాతృభాషమీద అభిమానం లేకను కాదు. మాతృభాషలో విద్యాభ్యాసం ఎంత సుఖవాద్యమో వారికి తెలియకనూ కాదు. మనరాష్ట్రంలో ఇటువంటి అనేక రాష్ట్రాలు గల దేశంలో ఒక భాగమే అవడం వల్ల, తమ విద్యార్థుల భవిష్యత్తు ఎలా వుంటుందో అనే భయం తప్ప మరొకటిలేదు. ఈ నాలుగైదు సంవత్సరాలలోను ఈ పరిస్థితులలో ఎటువంటి మార్పు రాలేదు. అందువల్ల, ఆ సమస్య అలాగే వుండికూడా. దానికి తగిన పరిష్కార మార్గం దొరకక లేదు

విశ్వవిద్యాలయాల స్థాయిలో బోధనా భాష సమస్య జాతీయ భాష, జాతి సమైక్యం వంటి ముఖ్యమైన, జటిలమైన సమస్యలతో ముడివడి వుంది. అందరివి కలిసికట్టుగా తీసుకువెళ్లగల జాతీయ భాష ఇంతవరకు ఏర్పడలేదు జాతి మనది. స్వాతంత్ర్యం రావడంతోనే దేశంలో హిందీ జాతీయ భాష కావడానికి తగిన వాతావరణం వుంది. అది జారవిడుచుకుని, 15 సంవత్సరాల తరువాత హిందీని జాతీయ భాషగా చేయబోతే దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాలు ఆ ప్రయత్నాన్ని ప్రతిఘటించాయి.

భాషాభిమానం

భాషాభిమానం మతాభిమానం కంటె కూడా బలవత్తరమైంది. ఈ విషయం మొన్నటి బంగ్లాదేశ్ అవతరణలో స్పష్టమైనది. అప్పుడు తలెత్తిన పరిస్థితులకు మార్గంలేక ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ మాతృభాషగాలేని రాష్ట్రాన్ని కలిసి హిందీ జాతీయ భాష కావాలని కోరేవరకు ఆ పని జరగదని హామీ ఇచ్చారు. దీనివల్ల ఇప్పటికే, ఎప్పటికీ కూడా హిందీ అధికార భాష కావాలనే ఆకాంక్షలు పూర్తిగా దూరమయ్యాయి. ఈ సమస్యా పరిష్కారానికి ఇక ఎప్పుడు ప్రయత్నంచేసినా అల్లకల్లోలం తప్పదు. పరిష్కరించదగినదే ఒక సమస్యగా ఇది ఎప్పటికీ వుండిపోవలసిందే.

ఇది యిలా వుండగా, ఇంగ్లీషును పూర్తిగా కొంగిండడంవల్ల దేశవ్యాప్తంగానే రంగం వాడిల్లగల పరిస్థితులు తలెత్తగలవనే భయంతో ఇంగ్లీషును నిర్బంధ పాఠ్యాంశంగా కొనసాగించక తప్పలేదు. ఆ పరిస్థితులలో దీన్ని మించిన పరిష్కార మార్గం కనపడలేదు తత్ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిన సుమారు ముప్పై ఏళ్ళ తరువాత కూడా ఇంగ్లీషును మనం వదిలివేయడం జరుగుతూనే వుంది. ఇది ఎంతో విగ్రహపడవలసిన దేశ అవసరణలో సమస్యమైనది. అప్పుడు తలెత్తిన పరిస్థితులకు మార్గంలేక ప్రధాని శ్రీమతి ఇందిరా మాతృభాషగాలేని రాష్ట్రాన్ని కలిసి హిందీ జాతీయ భాష కావాలని కోరేవరకు ఆ పని జరగదని హామీ ఇచ్చారు. దీనివల్ల ఇప్పటికే, ఎప్పటికీ కూడా హిందీ అధికార భాష కావాలనే ఆకాంక్షలు పూర్తిగా దూరమయ్యాయి. ఈ సమస్యా పరిష్కారానికి ఇక ఎప్పుడు ప్రయత్నంచేసినా అల్లకల్లోలం తప్పదు. పరిష్కరించదగినదే ఒక సమస్యగా ఇది ఎప్పటికీ వుండిపోవలసిందే.

ఇది యిలా వుండగా, ఇంగ్లీషును పూర్తిగా కొంగిండడంవల్ల దేశవ్యాప్తంగానే రంగం వాడిల్లగల పరిస్థితులు తలెత్తగలవనే భయంతో ఇంగ్లీషును నిర్బంధ పాఠ్యాంశంగా కొనసాగించక తప్పలేదు. ఆ పరిస్థితులలో దీన్ని మించిన పరిష్కార మార్గం కనపడలేదు తత్ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిన సుమారు ముప్పై ఏళ్ళ తరువాత కూడా ఇంగ్లీషును మనం వదిలివేయడం జరుగుతూనే వుంది. ఇది ఎంతో విగ్రహపడవలసిన

మన విద్యారంగం

విషయమని ఎంతో మంది భావించినా కూడా ఈ కారణాల వల్లనే మనం ఇంకా ఇంగ్లీషు వదుపుతున్నామేగాని అది అంతర్జాతీయ భాష కావడంవల్ల, కాస్మోపాలిటన్ ప్రపంచంవారికి అది ఒక ద్వారం అవకంపల్ల మొదలైన అందరు ఏకరువు పెట్టే కారణాలవల్ల కాదేమోనని నిస్తుంది.

రష్యా, చైనా, జపాను దేశాలు ఇంగ్లీషు లేకపోతే మాత్రం అన్ని రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించలేదా? అన్నది ఎంత విజమైనా, ఇహ భాషా రాష్ట్రాలుగావున్న మన దేశ సమస్యలు. ఆ దేశాల సమస్యలకు సంబంధం లేదు. ఆ విషయం ఇప్పుడు అప్రస్తుతం, అసందర్భం కూడా.

ప్రాంతీయభాషలో ఉన్నత విద్యాభ్యాసం చేసినట్లయితే, ఇతర రాష్ట్రాలలో వీరికి విద్యాసౌకర్యాలు, ఉద్యోగావకాశాలు అసలు లేకుండాపోతాయని, యూనియన్ పబ్లిక్ సర్వీసికమిషన్ జరిపే ఐ.ఎ.ఎస్. వంటి అఖిలిండియా పరీక్షలు ఇప్పటికి ఇంగ్లీషులో తప్ప ఇంకా ఏ ఇతర భాషలలోను జరపడానికి వీలుపడకపోవడం వల్ల, మన విద్యార్థులకు ఎంతమాత్రం దేశస్థాయిలో ఉన్నతోద్యోగాలు పొందడానికి అవకాశం వుండదోయని, మనకు ముఖ్యంగాకనపడే ఇబ్బందులు.

దీనికి కూడా సమాధానం లేకపోలేదు. ఇది చాలా తక్కువమందికి సంబంధించిన సమస్య. పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులు చదువుతున్న వారిలో ఎంతమంది ఐ.ఎ.ఎస్. పరీక్షకు వెడుతున్నారు? ఆ వెళ్ళినవారిలో ఎంతమంది ఉత్తీర్ణులవుతున్నారన్నది వేరే విషయం. అది విద్యా ప్రమాణాలకు సంబంధించినది. బోధనా భాష తెలుగు వున్నప్పటికీ డిగ్రీస్థాయి వరకు ఇంగ్లీషు చదువుతూనే వున్నారుకదా! ఆ భాషాజ్ఞానంతో దేశస్థాయిలో జరిపే రిక్రూట్‌మెంటులో వీరు మిగతావారికంటె ఎందుకు తీసిపోవాలి? అని ఒక అభిప్రాయం కూడా వుంది. ఇందులో కూడా సత్యం లేకపోలేదు.

కాని, ఇప్పుడున్న ఇంగ్లీషు విద్యాప్రమాణాలను పటిష్ఠంచేసి, పెంపొందించగలిగిన అవకాశం కూడా ఎంతైనా వుంది. అన్నదే మనం ఆశించిన ఫలితాలు పొందగలుగుతాము

పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులలో బోధనా భాషగా తెలుగును ప్రవేశపెట్టడంవల్ల రాగల అనేక సమస్యలను జాగ్రత్తగా పరిశీలించి-వాటిని పరిష్కరించడానికి తగిన మార్గాలు ఆలోచించి చేపట్టబడితే. మొదట్లో కొన్ని ఇబ్బందులు, కష్టనష్టాలకు గురయినా క్రమేణా ప్రభుత్వం తన ఆశయాన్ని సాధించగలుగుతుం దనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ఈ క్రింది అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరం ఎంతగానో వుంది.

1. ఇప్పుడు డిగ్రీ స్థాయివరకు తయారు చేసిన పాఠ్యగ్రంథాలు వుండవలసిన విధంగా లేవని ప్రత్యక్షంగా బోధిస్తున్న అధ్యాపకుల నుంచి వినవస్తున్నది. అందువల్ల పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులకు కొనబడిన పుస్తకాలు ఇంకా ఎంతో జాగ్రత్తగా తయారు చేయవలసి వుంది. ఇది సాధించడానికి అవసరమైతే ఈ ప్రతిపాదనను ఒకటి, రెండు సంవత్సరాలు వాయిదా వేయవలసి వచ్చినా సరే అలా చేయడం మంచిది.

2. ఇప్పుడు డిగ్రీ తీసుకునేవారికి ఇంగ్లీషులో పరిజ్ఞానం 'స్టాండర్డు' వుండడం లేదు. దీనికి ముఖ్యమైన కారణం సరియైన పాఠ్యగ్రంథాలను ఎన్నిక చేయకపోవడం నిలబడుదాగా తగ్గించివేయడం వల్ల బ్రాంచులతో ప్రారంభించిన ఇంగ్లీషు చదువు 15 సంవత్సరాలయిన తరువాత కూడా తన బాలాని తక్కటి తప్పులు లేని భాషలో వ్యక్తంచేసే సామర్థ్యం సంపాదించలేకపోతుంటే, మనం అనుసరిస్తున్న బోధనా పద్ధతులలోనే ఏదో లోపం వున్నదన్నమాట. ఇది పూర్తిగా మార్చి పూర్వపు ప్రమాణానికి తీసుకువెళ్ళడం ఎంతయినా అవసరం.

3. తెలుగు మీడియంలో చదివినవారికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉద్యోగ సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చింది. ఇదివారు అన్ని ద్యా శాఖలు. ఎల్.ఐ.సి. ప్రభుత్వసంస్థలు ప్రయివేటు కంపెనీలుకూడా అదే మాదిరిగా చేసే ఉట్టు చూడాలి.

4. ఐ.ఏ.ఎస్. పరీక్షలు ప్రాంతీయ భాషలలో నయినా జరపాలి. లేకపోతే రాష్ట్ర జనాభానుబట్టి రిక్రూట్‌మెంట్ జరపాలి. దీనివల్ల ప్రమాణాలు దెబ్బతినక తప్పదు. వేరే గత్యంతరం లేదు. రిజర్వేషన్లు వుండడంవల్ల ప్రమాణాలు పడిపోతే ఏమి చేస్తున్నాము?

5. మంత్రులు, శాసనసభ్యులు, ప్రభుత్వోద్యోగులు విధిగా వారిపిల్లలను తెలుగు మీడియం చదువులే చదంపాలి.

6. ఎల్లిక్ స్కూల్సులోకూడా విధిగా తెలుగు మీడియం తరగతులే నడపాలి.

—శ్రీ అందవిలి సత్యనారాయణ

జపాన్‌కు రక్తచందనం ఎగుమతి చేసే అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 23— రక్తచందనం ఎగుమతిచేసే విషయమై జపాన్ బృందం ఒకదానితో రాష్ట్ర ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతున్నది.

అటవీ సంపద శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీమ్ అలీఖాన్‌తో నేడు ఇక్కడ పత్రికల వారికి ఈ సంగతి వెల్లడిస్తూ, ఈ ఒప్పందం జరగగానే తర్వాత స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ద్వారా రూ. ఎగుమతులను నియంత్రించడం జరుగుతుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి 1975 ఉన్నంత రక్తచందనం కొనడానికి జపాన్ సుముఖంగా వున్నది. కాని, సాధారణ 75 టన్నులు మాత్రమే సమకూర్చగలుగుతున్నట్టు రాష్ట్రప్రభుత్వం వున్నది కనుక జపాన్ వారికి ఈ సంగతి తెలియజేశారు. ఈ ఒప్పందం జరగగానే తర్వాత స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ద్వారా రూ. ఎగుమతులను నియంత్రించడం జరుగుతుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి 1975 ఉన్నంత రక్తచందనం కొనడానికి జపాన్ సుముఖంగా వున్నది. కాని, సాధారణ 75 టన్నులు మాత్రమే సమకూర్చగలుగుతున్నట్టు రాష్ట్రప్రభుత్వం వున్నది కనుక జపాన్ వారికి ఈ సంగతి తెలియజేశారు. ఈ ఒప్పందం జరగగానే తర్వాత స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ద్వారా రూ. ఎగుమతులను నియంత్రించడం జరుగుతుందని చెప్పారు.

అటవీ సంపద శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీమ్ అలీఖాన్ మాట్లాడుతూ, తదుపరి రక్తచందనం చెట్లను మొదలైన అందరు ఏకరువు పెట్టే కారణాలవల్ల కొదేమోనని నిస్తుంది.

రష్యా, చైనా, జపాను దేశాలు ఇంగ్లీషు లేకపోతే మాత్రం అన్ని రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించలేదా? అన్నది ఎంత విజమైనా, ఇహ భాషా రాష్ట్రాలుగావున్న మన దేశ సమస్యలు. ఆ దేశాల సమస్యలకు సంబంధం లేదు. ఆ విషయం ఇప్పుడు అప్రస్తుతం, అసందర్భం కూడా.

ప్రాంతీయభాషలో ఉన్నత విద్యాభ్యాసం చేసినట్లయితే, ఇతర రాష్ట్రాలలో వీరికి విద్యాసౌకర్యాలు, ఉద్యోగావకాశాలు అసలు లేకుండాపోతాయని, యూనియన్ పబ్లిక్ సర్వీసికమిషన్ జరిపే ఐ.ఎ.ఎస్. వంటి అఖిలిండియా పరీక్షలు ఇప్పటికి ఇంగ్లీషులో తప్ప ఇంకా ఏ ఇతర భాషలలోను జరపడానికి వీలుపడకపోవడం వల్ల, మన విద్యార్థులకు ఎంతమాత్రం దేశస్థాయిలో ఉన్నతోద్యోగాలు పొందడానికి అవకాశం వుండదోయని, మనకు ముఖ్యంగాకనపడే ఇబ్బందులు.

దీనికి కూడా సమాధానం లేకపోలేదు. ఇది చాలా తక్కువమందికి సంబంధించిన సమస్య. పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులు చదువుతున్న వారిలో ఎంతమంది ఐ.ఏ.ఎస్. పరీక్షకు వెడుతున్నారు? ఆ వెళ్ళినవారిలో ఎంతమంది ఉత్తీర్ణులవుతున్నారన్నది వేరే విషయం. అది విద్యా ప్రమాణాలకు సంబంధించినది. బోధనా భాష తెలుగు వున్నప్పటికీ డిగ్రీస్థాయి వరకు ఇంగ్లీషు చదువుతూనే వున్నారుకదా! ఆ భాషాజ్ఞానంతో దేశస్థాయిలో జరిపే రిక్రూట్‌మెంటులో వీరు మిగతావారికంటె ఎందుకు తీసిపోవాలి? అని

"రావణుడు మధ్యప్రదేశ్ పాంతం రాజు": శ్రీ సంకాలియా అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 23— రావణుడు మధ్యప్రదేశ్‌లోని ఒకానొక రాజ్యానికి రాజు దక్షిణభారతదేశంలో కాని, శ్రీలంకలో కాని ఆయన కే విధమైన సంబంధం లేదు.

నిన్న ఇక్కడ ఆర్యయన బృందం సమావేశంలో ప్రవచనాన్ని, వాల్మీకి రచించిన రామాయణంలోని అంశాలను పరిశీలిస్తే, రామాయణ కాలం క్రీస్తు తర్వాత 2-7 శతాబ్దాలమధ్య ఎప్పుడైనా కావచ్చునని సుప్రసిద్ధ పురాతత్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ సాంకాలియా నిన్న ఇక్కడ వివరించారు

రామాయణంలో వర్ణించిన అయోధ్యలు ఇనుములో చేసినవని, ఇనుము యుగం క్రీస్తుపూర్వం మొదటి శతాబ్దం తర్వాతి అరంభమైనదని ఆయన వివరించారు.

రామాయణంలో సీత దరించిన దుస్తుల వర్ణనలబట్టి అని పట్టబట్టలని, పట్టుకూడా పై కాలాలదే అని ఆయన అన్నారు.

రామాయణ వర్ణనలలో ప్రస్తావనకు వచ్చిన పాశ్చాత్యులు మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, దక్షిణ బీహారులలో మాత్రమే కనిపిస్తాయి. అందులో పేర్కొన్న లంక మధ్యప్రదేశ్ ప్రాంతంలోనే వుండివుండాలి. మధ్యప్రదేశ్ ప్రాంతాలలో ప్రత్యేకించి వింధ్య పర్వత ప్రాంతాలలో పెక్కు లంకలున్నట్టు చరిత్ర తెలుపుతున్నదని అయన పేర్కొన్నాడు.

రామాయణంతో సంబంధం గల ప్రాంతాలలో త్రవ్వకం

చండీపుర్, డిసెంబర్ 23— శ్రీరాముడు, దశరథులకు సంబంధం వున్న అయోధ్యలో రెండు చోట్ల త్రవ్వకాలు ప్రారంభమౌతాయని సుప్రసిద్ధ పురాతత్వ శాస్త్రవేత్త శ్రీ బి. బి. లాల్ నేడిక్కడ ప్రకటించారు.

ఇండియన్ అర్కిలాజికల్ సొసైటీ ఎమిదవ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ రామాయణంలో సంబంధంకల ప్రదేశాలన్నిటిలో సమగ్రంగా త్రవ్వకాలు జరిపించాలని సంకల్పించినట్టు శ్రీలాల్ పేర్కొన్నారు.

అయోధ్యపాటు జరిగే ఈ పరిశోధనలకు పురావస్తు శాఖ యు.పి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తాయి

శ్రీరాముడు, శ్రీకృష్ణుని తదుపరి కాలానికి చెందిన వాడుగా చరిత్రకారులు అవకాశాలపై వంశయం గలవారివలె కంలోనే మధురలోని శ్రీకృష్ణుని జన్మభూమిలోను. అయోధ్యలో శ్రీరాముని జన్మ భూమిలోను త్రవ్వకాలు నిర్వహించగలమని ఆయన అన్నారు

అర్జెంటీనాలో తిరుగుబాటు దళం లొంగుబాటు

బ్యూనస్ ఎయిర్స్, డిసెంబరు 23— పెరెడెంట్ పెరాన్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న అర్జెంటీనా పైమానికదళంలోని తిరుగుబాటువర్గం నిన్న తెల్లవారు జామున ప్రభుత్వానికి లొంగిపోయినట్టు ఇక్కడ వెల్లడైంది.

ఎయిరోపార్కు పైమానిక స్థావరంలో ఒక ఏడవ బ్రిగేడ్ భారత లాకమావం ప్రారంభం చేటి ఉదయం 10945 గంటల సుంచి అధికారుల ఆజ్ఞలను తిరస్కారించి వేయడం అంగీకరించినట్టు అధికార వార్తాసంస్థ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

జనవాక్యం

మామిడి తోటలకు వాణిజ్యపు పన్ను

మామిడి తోటల పెట్టుపాతం. సరాసరి పరపాతం 10-12 అంగుళాలు వుంటుంది ఏ పంటలకు అడవైనదుమామిడికాక పోవడం చేత పూర్వులు మామిడితోటలను పేళాడు. ఇది వసరులులేని పంట తోటల కాపు వాతావరణాన్ని బట్టి వుంటుంది. మామిడి తోటలు ఒక సంవత్సరం పండితే రెండు మూడేళ్లు సరిగా పండవు. వంట పచ్చే తడుణం వేసవికాలం కాపడంచేత గాలి వానల బెడద. పంటతెగులు ఎక్కువగా ఉంటాయి. ఈ ప్రాంతంలో చాల చరకు మొదట తోటలువ్వాయి. అవి 60నుంచి 60 సిష్టపై బడినవి. బరంలేక స్థల విడగ పక్కనవి. అందుచే కాపు చాల తక్కువ తోటలు వున్నాయని చెప్పుకోవడమే కాని, ఆకాలం తక్కువ.

తిలోటలు తోటవేసి పెంచిన ఆరు సంవత్సరాలవరకు చెట్టుకాయలుకాయదు

రాష్ట్ర ప్రభుత్వం మామిడి తోటల్ పెంచడం ఇప్పుడు సంగా దృష్టికరించి అడవిపుట్టు ఎకరాకు 13-70 రూపాయలు పెంచారు. మొత్తం సుమారు ఎకరాకు రు. 16-00 తేను అయినది. ఇది భూమిశిస్తు మామిడి చెట్లు, ఒకసారి 1974-75అవిరంగా కాయడం పెంచడం చేత రైతు బాగా ఇబ్బందుల పాలయాడు

1984 వ సంవత్సరం [illegible] పూర్తిగా పూత నమయంలో మామిడి కూడిపోయినది. మిగిలినది గాలివానల దెబ్బతిన్నది. దీనికి రోగ ప్రభుత్వం వారు హామీలు పంట అగు ఎంతో ఇంత వరకు నిర్ణయం చేయకుండా, అలాగే పంట సందర్భంలో తక్కువ పంటని చెప్పి పూర్తి రెమిషన్ ఇవ్వడమనేది అర్థం లేనిదే అన్నది. కాని దీని వల్లనాడు అలాగే చెప్పి ఇవ్వాలి వారు చెప్పలేదు. రైతు దాచింపవల్లని అర్థంచేసుకోవలసి వస్తున్నది.

కొన్నిచోట్ల తహసీల్దార్లు మైనరు అటవీ ఉత్పత్తులను ఉత్పత్తిలేకపోతే భూములకు తక్కువ పన్నులు వేస్తారు. ఇవ్వడంలేదు అని అడుగుతున్నారు.

ఈ అనుచితాన్ని మార్చుకోవలసిన. ఇంటిమీదుంగా పంటలేనిభూములలోనే. ప్రస్తుతం. పూర్తిగా రద్దుచేయవలసిన ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

లింగం వీరభద్రయ్య చౌదరి.
పెదనందిపల్లు, కృష్ణాజిల్లా

ప్రభుత్వానికి అభ్యర్థన

ఈ సంవత్సరం వరి(వార్వా)పంటల పెట్టుబడిపెట్టిన రైతులకు ఇబ్బందులలో చిక్కుకొని వారికి పైన అగ్గినది.

మామిడి పంటకంటించిన మామిడిపూత పెట్టి ఎకరాలకొద్దీ పంట నేడుకు అయిన పంట

విక్రయ స్థానంలోనే బెల్లంపై పన్ను విధింపు ప్రతిపాదన

పరిశీలించగలమని మంగళగిరిలో రాష్ట్ర బెల్లం ఉత్పత్తిదారులమహాసభలో ఆర్థికమంత్రిహామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 22—గతంలో శాసనసభ తీర్మానించినట్టు రాష్ట్రంలోని వైవేట్ చక్కెర మిల్లులను తగిన సవరణలతో జాతీయం చేయడం తథ్యమని నేడు మంగళగిరిలో జరిగిన రాష్ట్ర బెల్లం చెరకు ఉత్పత్తిదారుల మహాసభలో ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి చెప్పిండారు.

మంగళగిరి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో జరిగిన ఈ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రస్తుతం బెల్లం ఉత్పత్తిచేసే రైతులపై విధించే పన్నులకు బదులు విక్రయ స్థానంలో పన్ను విధించే పద్ధతి అమలును పరిశీలించగలమని శ్రీ రెడ్డి హామీ ఇచ్చారు.

అవసరమైతే జనవరి 15 లోగా చట్టాన్ని సవరించగలమని ఆయన అన్నారు.

ప్రస్తుతం బెల్లం ఉత్పత్తిదారుల నుంచి పన్నులు వసూలుచేయకుండా చూడాలని మహాసభ చేసిన విజ్ఞప్తిని మంత్రి తిరస్కరించారు.

రెవిన్యూశాఖ ప్రథమ కార్యదర్శి, పన్నుల అధికారులు, శాసనసభ్యులకలిసి బెల్లం ఉత్పత్తిదారుల సమస్యలను పరిశీలిస్తున్నారని, వసూలుచేస్తున్న పన్నులను పంక్తేను పద్ధతిలో వినియోగిస్తున్నామని మంత్రి అన్నారు.

పన్నుల రద్దు మినహా ప్రతినిధులు ఏమి కోరినా ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని శ్రీ రెడ్డి అన్నారు.

గతంలో సుమారు నాలుగు లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుండిగా, 30 శాతం చక్కెర మిల్లులకు, ఒకశాతం అండసారి మిల్లులకు, మిగతా 50 శాతం ఇతర వినియోగాలకు, 50 శాతం బెల్లం తయారీకి వినియోగిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

ప్రస్తుతం చెరకు ఉత్పత్తి 5½ లక్షల టన్నులకు పెరగడానికి అధికం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు శ్రీ రంగారెడ్డి చెప్పారు

రాష్ట్రంలో ఉత్పత్తిఅయ్యే చెరకులో 95 శాతం ఈ జిల్లాలో ఉత్పత్తి అవుతున్నదని, అమ్మకం పన్ను ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మల్టిపర్పస్ టాక్స్‌గా వసూలు చేశారని అనేక రూపాలదాన్ని 1974 నాటికి మన ప్రభుత్వం బెల్లం ఉత్పత్తిదారులను మొదటి అమ్మకందారుగా పరిగణించి అమ్మకం పన్ను అరు శాతం విధించిందని మంత్రి తెలియజేశారు

ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య అనేక రకాల దళారీలు తయారయ్యారని ఈ సమస్యను పరిశీలించి సక్రమమైన విధానం రూపొందించగలమని మంత్రి చెప్పారు. బెల్లం ఉత్పత్తి క్రషర్ లైసెన్సులను ఇవ్వవలదని పెద్ద మిలులు ప్రారంభిస్తే అనేక సందర్భాలలో ప్రభుత్వం రైతాంగానికి లైసెన్సులు జారీచేసిందని ఆయన చెప్పారు

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తూ, చక్కెరను విదేశాలకు ఎగుమతిచేసి 475 కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యం సంపాదిస్తున్నామని, పన్నులద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 6 కోట్లు, కేంద్రానికి 150 కోట్ల రూపాయలు లభిస్తున్నవని తెలిపారు.

చెరకు రైతుల కష్టనష్టాలు తీర్చడానికి అక్రమ లాభాలు ఆర్జించే ఎండదార మిల్లులను జాతీయం చేయడమే ఏకైక మార్గమని ఆయన అన్నారు.

రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి కృష్ణారావు బెల్లం ఉత్పత్తి రుటీన్ పరిశ్రమగా వర్ణిస్తూ క్రషర్లపై లైసెన్సుల విధానాన్ని వెంటనే రద్దుచేయాలని కోరారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ జి. వి. రత్నయ్య దేశంలోని చెరకుమీద దరిత్రను పరిరక్షిస్తూ రైతులపై విధించే అమ్మకం పన్నును రద్దుచేయాలని కోరారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ రాసు వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులపై పన్నులు రద్దు చేసి పథకం పదినాడు అధ్యోదయకరమైన విధానాలు అవలంబించాలని కోరారు.

ఎం.ఎల్.ఎ. శ్రీ యడ్లపాటి వెంకట్రావు ప్రసంగిస్తూ ఆసక్తిగల పరిశోధన కేంద్రం పరిశ్రమలు రైతులకు అందాలని క్రషర్లపై లైసెన్సు విధానం రద్దు చేయాలని కోరారు.

ఎం.ఎల్.సి. శ్రీ పి రాజగోపాల నాయుడు ప్రసంగిస్తూ, చెరకు పన్ను జిల్లాలో రైతులపై వ్యయం పడుతుంటే మరల లైసెన్సు విధానం అనవసరమని, పన్నులు ఎగవేసే దళారీలను నిర్మూలించాలని కోరారు.

రాష్ట్ర లాండ్స్ కిసాన్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కాపిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ, రైతులపై ఒత్తిడితెచ్చే పద్ధతులను రద్దుచేసి ఆసుపాలు చక్కెరను రూపొందించాలని కోరారు.

శాసనసభ్యులు శ్రీ ఎం. వాగిరెడ్డి, సర్వశ్రీ దంతా వెంకట్రావు, అల్లాడి అప్పలస్వామి, పల్లెల పద్మనాభరావు, కె. రామిరెడ్డి, ఆర్. గంగయ్య, ఎస్. వి. సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.

రైతులకు మిలులు ఇవ్వవలసిన బకాయిలపై వడ్డీఇచ్చే విధంగా చట్టాన్ని సవరించాలని, దేవర్లె ప్రాంతాన్ని చల్లపల్లి మిలు ఏరియాగా ప్రకటించాలని, సుగర్ కేన్ డెవలప్‌మెంట్ బోర్డును, బెల్లం మార్కెట్ యార్డును మంగళగిరిలో ఏర్పాటుచేయాలని, కరెంటు వాడకంపై వెయ్యిరూపాయలు ఒకేసారి చెల్లించవలసిన విధానాన్ని రద్దుచేయాలని మహాసభ తీర్మానించింది.

చిత్తూరులోని పెద్దమాళ్ళ పరిశోధనా కేంద్రాన్ని పూర్తిస్థాయి కేంద్రంగా ఏర్పాటు చేయాలని, బెల్లం ఉత్పత్తిదారులపై విధించిన అరుశాతం పన్నును రద్దుచేయాలని 1974 నవంబరు నుంచి రైతులకు జారీచేసిన నోటీసులను ఉపసంహరించాలని కూడా కోరుతూ సదస్సు తీర్మానించింది.

చెరకు సాగుబడి వ్యయం అధికమైనందున చెరకు కనీస ధరను ఉన్న 150 రూపాయలుగా నిర్ణయించాలని చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ సమీపాన 40 లక్షల రూపాయలు బకాయిలువుండిన విధంగా మిలులు బకాయిలు పెట్టకుండా, రైతులకు రక్షణగా చట్టాన్ని సవరించాలని, బెల్లం తయారుచేసే క్రషర్లపై విధించిన లైసెన్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, చక్కెర మిల్లులు తమ మండలాలలో జనవరి 10, 1976 లోగా తమ ఉత్పాదక శక్తి మనుసరించి రైతులతో ఒప్పందాలను చేసుకోవాలని, ఒప్పందంలో లేని చెరకును అండసారి మిల్లులకు పరవరా చేసే హక్కు రైతులకు వుండాలని మహాసభ తీర్మానాలలో కోరింది.

తొలుత మంత్రి, డి.ఆర్.టి. శ్రీ కె. ఎస్. శర్మ, సమాచార శాఖ డైరెక్టరు శ్రీమతి రాజ్యలక్ష్మి, వి.వి.నటుడు శ్రీ కృష్ణ ప్రతినిధి తదితరులు బహుకాలావధ్ధి నటుడు శ్రీ కృష్ణకు స్టూడియో నిర్మాణార్థం ఇచ్చిన స్థలాన్ని పరిశీలించారు.

గట్టి పిండాలు

మిలాన్, డిసెంబరు 22—న్యూయార్క్‌నుంచి 122 మంది ప్రయాణీకులతో ఇక్కడికువచ్చిన ట్రాన్స్ వరల్డ్ ఎయిర్ లైన్స్ జెట్ విమానం మిలాన్ విమానాశ్రయంలో దిగిన అనంతరం రన్‌వేపై దారి తప్పిన పరిణామంగా విమానం విచ్చిన్నమైనా ప్రయాణీకులంతా సురక్షితంగా వున్నారు.

కొద్దిపాటి గాయాలు తగిలిన వారికి సమీపంలోని ఆస్పత్రిలో చికిత్స జరిగిందని, ఎవరి పరిస్థితి ప్రమాదకరంగాలేదని అధికారులు తెలియజేశారు

తిరిగి అక్కాయ్‌పన్ను విధించే అవకాశం

మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి వెలడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22—అక్కాయ్‌పన్ను తిరిగి ప్రవేశపెట్టే అవకాశంవున్నట్టు మున్సిపల్ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడిక్కడి సూచనప్రాయంగా చెప్పారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వనరులు అభివృద్ధికి తీవ్రంగా కృషిచేస్తున్నట్టు తెలిపారు. నగరంలో ఆస్తిపన్ను కొత్త అంచనాలో మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయం 2.5 కోట్లకు పెరగగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మొత్తంమీద కొద్ది సంవత్సరాలలో నగర కార్పొరేషన్ ఆదాయం ఎడుకోట్ల రూపాయలకు చేరే అవకాశం వున్నట్టు ఆయన చెప్పిండారు.

నగరంలో మంచినీటి సమస్యను ఆయన ప్రస్తావిస్తూ సింగూర్ మంచినీటి పరవరా పథకానికి ముఖ్యమంత్రి త్వరలో శంకుస్థాపన చేయగలరని చెప్పారు.

సింగూరు ప్రాజెక్టుతోపాటు మంజీరా నీటిని హుస్సేన్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, చెరువులకు పరవరా చేయడం జరుగుతుందన్నారు. దీనికోసం మంజీరా ప్రాజెక్టు నీటి నిల్వ శక్తిని పెంచే ప్రతిపాదన వుంది.

ఈ ప్రాజెక్టు అమలులో నగరంలో మంచినీటి సమస్య పరిష్కారం కాగలదని శ్రీ సుబ్బారాయుడు అన్నారు.

వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధికి పథకాలు

ఆంధ్రప్రదేశ్ భూమితనఖా బ్యాంకి అమలుజరపగలదని శ్రీ రత్నసభాపతి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22—వ్యవసాయాధారమైన చిన్న పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించే విధంగా తన కార్యక్రమాలను విస్తృతం చెయ్యడానికి ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమితనఖా బ్యాంకి అనేక పథకాలను రూపొందించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక భూమితనఖా బ్యాంకుల మహాసభలో స్వాగతోపన్యాసం చేస్తూ కేంద్ర భూమితనఖాబ్యాంకి విద్యాహకుడు శ్రీ వి. రత్నసభాపతి తమ బ్యాంకి చేపట్టిన వివిధ పథకాలను వివరించారు.

ఇంతవరకు కేవలం వ్యవసాయాభివృద్ధికి మాత్రమే ఋణాలను ఇవ్వడం జరుగుతూ వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

అదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, హైదరాబాద్, మహబూబ్‌నగర్, కృష్ణా, నెల్లూరు, పశ్చిమ గోదావరి, కడప జిల్లాలలో 17,250 పాడి పశువుల కొనుగోలుకు 36,480 వేలు, అనంతపురం, కడప, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, హైదరాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలలో 3700 గొర్రెల కొనుగోలుకు 143 73 లక్షలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో పట్టువరి క్రిమికీటకాభివృద్ధికి 65 07 లక్షలు ఋణాలుగా ఇవ్వనుంకల్పించినట్టు ఆయన పేర్కొన్నారు.

కొత్తేరు చెరువు ప్రాంతంలో జాలరులకు 163.20 లక్షలచేరకు ఋణాలు ఇవ్వడానికి ఉద్దేశించిన ఒక పథకాన్ని కూడా బ్యాంకి రూపొందించింది. ఈ పథకాలన్నింటినీ ప్రస్తుత సంవత్సరంలో అమలు పరచడం జరుగుతుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో భూమి తనఖా బ్యాంకులు రైతులకు కేవలం 12 శాతానికి మాత్రమే పరిచయం అయ్యాయి. ఈ బ్యాంకులను అన్ని జిల్లాలలో నెలకొల్పిన తర్వాత 54,0 453 మంది రైతులు మాత్రమే దీనిని ఉపయోగించుకున్నారు.

ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు ఏర్పాటయి వచ్చినప్పటినుంచి ఈ ఏడాది జూన్ వరకు 171.56 కోట్ల రూపాయలు ఋణాలుగా ఇచ్చినట్టు.

ఈ ఏడాది 24 కోట్ల రూపాయలు ఋణాలుగా ఇవ్వాలని అనుకున్నారు. అయితే ఈ మేరకు జరిగిన పురోగతి నిరాశాజనకంగా వుంది. ఈ ఏడాది నవంబరు ఆఖరు వరకు పది కోట్ల రూపాయలు మాత్రమే ఋణాలుగా విడుదల చేయడం జరిగింది.

భూమి తనఖా బ్యాంకులు వచ్చేనాలుగు నెలలలో 14 కోట్ల రూపాయలు వంద వలసివుంది.

కేంద్ర భూమితనఖా బ్యాంకి వర్సస్ ఇన్‌చార్జి శ్రీ వి. రత్నసభాపతి ప్రాథమిక భూమితనఖాబ్యాంకులకు వ్రాసిన లేఖను బట్టి ఈ విషయం తెలిసింది.

కొన్ని బ్యాంకులలో ఋణాల కోసం దరఖాస్తులే తగినన్ని రావడంలేదు. ఋణాలకోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చేలా కృషి చేయవలసిందిగా శ్రీ రత్నసభాపతి, బ్యాంకుల పాలక వర్గాలను కోరారు.

ఆయన వ్రాసిన లేఖలో, అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ప్రత్యేకమైన అభివృద్ధిపథకాలు మంజూరుచేసినట్టు శ్రీ రత్నసభాపతి తెలిపారు.

ఈ పథకాలక్రింద మైనర్ ఇరిగేషన్ పనులకు 93 78 కోట్లు, ఆయకట్టు అభివృద్ధికి 2.43 కోట్లు, పట్టు పరిశ్రమకు 74 లక్షలు, పాడి పరిశ్రమకు 1.42 కోట్లు గొర్రెల పెంపకానికి 31 లక్షలు, చిన్న రైతుల అభివృద్ధి సంస్థకు 5 85 కోట్లు వెచ్చిస్తారు.

1974-75 లో భూమి తనఖాబ్యాంకు ఇచ్చిన ఋణాలో మూడింట రెండు వంతులు చిన్న, మధ్యతరగతి రైతులకు అందాయి.

ప్రధానితో అన్నా డి. ఎం. కె నాయకుని చర్చలు

మద్రాసు, డిసెంబరు 22—పార్లమెంటు సభ్యుడు, అన్నా డి. ఎం. కె. ఉపప్రధాన కార్యదర్శి అయిన శ్రీ కె. మనోహరన్ ఢిల్లీలో ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకొని సుమారు 30 నిమిషాలు చర్చలు జరిపినట్టు తమ పార్టీ కార్యాలయం నేడు ప్రకటించింది ఉజ్జ్వలమైన, సమున్నతమైన భవిష్యత్తు వ్రాతపదినగా ఈ చర్చలు జరిగినట్టు ప్రకటనలో వివరించడం జరిగింది.

మొన్న న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ ఫిలిం అవార్డుల ఉత్సవంలో ఉత్తమ దర్శకుడు ("సోవార్ కెల్లా")గా ఎన్నికైన శ్రీ సత్యజిత్ రేకు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ రజత కమలాన్ని, 20 వేల రూపాయల నగదు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

మనుగూరు గనుల సమీపంలో ఐదు కోట్ల ఖర్చుతో కొత్త పట్టణం

నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కొత్తగూడెం, డిసెంబరు 22—ఇక్కడికు నాలుగు కిలోమీటర్లదూరంలో మునుగూడు బొగ్గు గనుల సమీపంలో ఐదుకోట్ల ఖర్చుతో నిర్మించతలపెట్టిన ప్రకాశంనగరుకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఈ కొత్త గనులు నాలుగో దేశంలో సింగరేణి గనులను మించి అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని అన్నారు.

ఈ శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభకు శ్రీ తోటకూర వెంకటనర్సయ్య అధ్యక్షతవహించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కోట పున్నయ్య మాట్లాడుతూ బొగ్గుగనులకు నిలయమైన ఈ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధిచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎట్టుదలతోవున్నాయని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ మనుగూడు బొగ్గుగనులనుంచి ఐదవ ప్రణాళికా కాలంలో ఏటా పదిలక్షల టన్నుల మేరకు బొగ్గు లభించగలదని అన్నారు.

ఆరవ సంవత్సర ప్రణాళికా కాలంలో 2.5 లక్షల టన్నుల బొగ్గు త్రవ్వకం జరుగగలదని అందనా వేయడం జరిగిందని. ఈ గనులలో 2.5 కోట్ల టన్నుల బొగ్గు లభించగలదని ఆశించడం జరుగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

సింగరేణి అప్పగింతకు రాష్ట్రం వైముఖ్యం

సింగరేణి గనులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖం కాదని, కేంద్ర ప్రభుత్వసంస్థల యాజమాన్యంలో, నిర్వహణలో ఉన్న అనేక బొగ్గు గనులకంటె సింగరేణి గనులు సమర్థంగా నిర్వహించబడుతున్నాయని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

ఈ గనులవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా కోటి రూపాయలు నెమ్మ రూపంలో లభిస్తుందని. ఈసొమ్మును ఈప్రాంతంలో రోడ్డు సౌకర్యాల వి స్తరణకు వినియోగించడం జరుగుతుందని ఆయన అన్నారు.

సింగరేణి గనుల సంస్థ సాధించిన ఫలితాలను ముఖ్యమంత్రి ప్రశంసించి బదవ ప్రణాళిక లక్ష్యాలను ఈ సంస్థ గడువుకుముందే సాధించిందని అన్నారు.

పదిలక్షల రూపాయల ఖర్చుతో నిర్మించతలపెట్టిన మధురోగుల అస్పత్రికి, గిరిజన యువకులకు వ్యవసాయంలో శిక్షణయిచ్చే శిబిరానికికూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

గుజరాత్ కె.ఎం.ఎల్.పిలో చీలిక ప్రమాదం

అహమ్మదాబాద్, డిసెంబరు 22—గుజరాత్ శాసనసభ, జిల్లా పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు విజయం సాధించడంతో రాష్ట్రంలో జనతాఫ్రంట్ మంత్రివర్గాన్ని సమర్థిస్తున్న కిసాన్ మజ్దూర్ లోకపక్షలో విభేదాలు పొడచూపుతున్నాయి.

పార్టీని రద్దుచేయవలసిందిగా కె. ఎం. ఎల్. పి. కార్యదర్శులలో ఒకరైన శ్రీ పాటిభాయి పటేల్ నిన్న ఒక ప్రకటనలో కోరారు.

దేశంలో కాగితం ఉత్పత్తి అభివృద్ధికి పథకం

—అధికార ప్రకటన—వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 22 — విద్యారంగానికి ప్రింటింగ్ పేపర్, ప్రాంతీ కాగితం తగినంతగా సరవరా చేయవలసిన ప్రాధాన్యతని దృష్ట్యా ప్రభుత్వం కాగితం ఉత్పత్తి అభివృద్ధి చేయడానికి విస్తృత పథకాన్ని రూపొందించినట్టు అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

దేశంలోని కాగితం పరిశ్రమకు తగిన ఉత్పత్తి శక్తి వున్నప్పటికీ, ఉత్పత్తిని ఏడాదికి 20 వేల టన్నులకు పరిమితం చేశారు. అయితే రెండు లక్షల టన్నులకు పైగా కాగితం అవసరాలున్నాయి.

పెక్కు చర్యలు తీసుకున్న పరిణామంగా కాగితం ఉత్పత్తి రెండు లక్షల టన్నులకు పెరిగింది.

తక్కువవడ్డీతో ఉత్పత్తి గణనీయంగా పెంచడానికి అవకాశాలున్నచోట కొన్ని ఎన్నికచేసిన ఫ్యాక్టరీలకు యంత్రాలు, సామగ్రి దిగుమతిచేసుకోవడానికి అనుమతించారు. ఈ పథకం 19 ఫ్యాక్టరీలకు వర్తిస్తుంది.

ఈ పథకంవల్ల కేవలం తొమ్మిదికోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఖర్చుతో 1.25 000 టన్నుల కాగితం అదనంగా లభిస్తుంది. ఈ విస్తరణ పథకం 1976 లో పూర్తి అవుతుంది.

ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే 50 వేల టన్నుల కాగితం అదనంగా ఉత్పత్తి అవుతున్నది.

అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు. ఇప్పటివరకు ప్రపంచబ్యాంకి పథకంక్రింద భూమి తనఖా బ్యాంకులు ట్రాక్టర్ల కోసం 20 003 దరఖాస్తులు స్వీకరించాయి

వీటిలో 933 మంది దరఖాస్తుదారులకు వచ్చే జూన్‌లోగా ట్రాక్టర్లు లభిస్తాయి. మిగిలిన దరఖాస్తుదారులకు, కొత్త పథకాన్ని అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఆమోదించిన తర్వాత ట్రాక్టర్లు ఇస్తారు.

ఫ్రంట్ మంత్రివర్గంలో కేరళ కాంగ్రెసుకు రెండు స్థానాలు

ఢిల్లీలో తుది చర్చల అనంతరం ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22— కేరళలో అధికారపక్షమైన యునైటెడ్ ప్రంటుకు, కేరళ కాంగ్రెసుకు మధ్య తుదిరిన ఒప్పందం ఫలితంగా కేరళ మంత్రివర్గంలో ఇద్దరు కేరళ కాంగ్రెసు ప్రతినిధులను ఈనెల 26వ తేదీన చేర్చుకొనడం జరుగుతుంది.

కేంద్ర నాయకులతో ఈ సమస్యపై నేడు చర్చలు జరిపిన అనంతరం కేరళ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎ. సి. జార్జి నేడు కేంద్రమంత్రి శ్రీ కె. సి. పంత్ ఇంటిలో విలేకరులతో మాట్లాడుతూ, వచ్చే ఎన్నికలలో వివిధ పార్టీలకు కేటాయించవలసిన స్థానాల విషయంలో, స్వీకరు పదవి విషయంలో ఒప్పందం కుదిరినట్టు వివరించాడు.

విధాన విషయంలో ఏర్పడిన కొన్ని మౌలికమైన విభేదాల ఫలితంగా 1964 లో తాము కాంగ్రెసునుంచి విడిపోయామని. తాము ఏ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్నామో వాటిలో కొన్ని ప్రదానిఅధిక కార్యక్రమంలో పున్నదృష్ట్యా మంత్రి వర్గంలోచేరి ప్రజాస్వామ్య శక్తులను బలపరచాలని తమపార్టీ నిర్ణయించిందని ఆయన అన్నారు.

తమ పార్టీ ప్రత్యేకతను, రాజకీయాలలో దాని ప్రాధాన్యాన్ని కూడా ఈ ఒప్పందంలో గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు.

సమస్తిపూర్ కేసుపై జనవరి 20 నుంచి విచారణ

పాట్నా, డిసెంబరు 22 — మాజీ రైల్వే మంత్రి ఎల్.ఎన్. మిశ్రా మృతికి దారితీసిన సమస్తిపూర్ బాంబు కేసుపై స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేటు కోర్టులో వచ్చే నెల 20వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది.

రైతులచే ట్రాక్టర్ల కొనుగోలుకు కొత్త పథకం

కేంద్ర భూమి తనఖా బ్యాంకిచే తయారీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22—రైతులు ట్రాక్టరు కొనుగోలు చేయడంకోసం ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమి తనఖా బ్యాంకి ఒక సూతన పథకాన్ని రూపొందించింది

ఈ పథకంకోసం 310 లక్షల రూపాయలు ఖర్చుచేసే ప్రతిపాదన వుంది.

ఈ పథకాన్ని ఆమోదం నిమిత్తం కొత్త పథకాన్ని అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఆమోదించిన తర్వాత ట్రాక్టర్లు ఇస్తారు.

దుకాణాలలో మోసాలుచేసే ముఠా

న్యూఢిల్లీ, డిసెంబరు 22—నలుగురు విదేశీయులతో సహా ఏడుగురు మోసకారుల ముఠాను నేడు పట్టుకున్నట్టు పోలీసులు తెలియజేశారు ఈ ముఠా ఢిల్లీ, జైపూర్, ఆగ్రా, శ్రీనగర్, బొంబాయిలో నేపాల్, బాంగ్‌కాక్, హాంగ్‌కాంగ్‌లలో పెద్ద దుకాణాలవారిని మోసగించి లక్షల రూపాయల విలువైన వస్తువులు సంపాదించినట్టు అరోపణ.

న్యూయార్క్‌లోని అమెరికన్ ఎక్స్‌ప్రెస్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ న్యూఢిల్లీలోని కార్యాలయద్వారా తన కార్డులను ఇచ్చారికి ఇచ్చిన క్రెడిట్ కార్డులను ఈ ముఠా సంపాదించి వాటిని తనతో గల విదేశీ వస్తువుల సహాయంతో ఉపయోగించి మోసం చేసినట్టు న్యూఢిల్లీ పోలీసు సూపరింటెండెంట్ చెప్పాడు.

జైపూర్‌లోని చేతివస్తువుల ఎంపోరియం యజమాని తన దుకాణంలో కొనుగోళ్ళకోసం వచ్చిన మిస్ ఫ్రాన్సెసా గురించి పోలీసులకు సిగ్నాలు చేశాడు. ఆమె ఈ ముఠా సభ్యురాలు. ఇది తెలుసుకున్న ఫ్రాన్సెసా షాపులోనుంచి పారిపోయింది. అత్యాత అమెను పొరుగు బాల్‌లో పోలీసులు అరెస్టు చేశారు

ఆమెపై పోలీసులు జరిపిన విచారణలో ఈ ముఠా కార్యకలాపాలు వెల్లడయ్యాయి ఆ తర్వాత పోలీసులు యూరోపులోని ఇతరులను కూడా అరెస్టు చేశారు.

సంగీత దర్శకుడు వసంతదేశాయ్ మృతి

బొంబాయి, డిసెంబరు 22—ప్రముఖ మ్యూజిక్ డైరెక్టరు శ్రీ వసంత కృష్ణ దేశాయ్ నేడిక్కడ మరణించారు

61 సంవత్సరాలున్న శ్రీ దేశాయ్ బ్రహ్మచారి. మహారాష్ట్ర కానసమండలి సభ్యుడుగా కొంతకాలంఉన్నాడు. శ్రీ దేశాయ్‌కి ఎమ్మెస్ అవార్డు కూడా లభించింది

శ్రీ దేశాయి నాలుగు దశాబ్దాలపాటు సంగీత దర్శకుడుగా పనిచేశారు. హిందీ మరాఠీ భాషలలో 65 పలన చిత్రాలకు ఆయన సంగీతం సమకూర్చారు.

ప్రధాని 20అంశాల ఆర్థిక కార్యక్రమాలపైకొత్త దేశభక్తి గీతాన్ని రికార్డుచేసి ఇంటికి తిరిగివచ్చి తాను వుంటున్న భవనంలో లిఫ్టు సంభవించిన ప్రమాదంలో శ్రీ దేశాయి మరణించారు.

ఒక మూకీలో చిన్న పాత్ర దంపడం ద్వారా 1927లో శ్రీ దేశాయి సినీజీవితం ప్రారంభమైనది. 'అయోధ్యాదా రాజా' అనే మరాఠీ టాకీకి మొట్టమొదటి సారిగా సంగీత దర్శకత్వం నిర్వహించారు

శ్రీ దేశాయి సంగీత దర్శకత్వం నిర్వహించిన చిత్రాలలో 'అమర్‌భూపాలీ 'ఝనక్ ఝనక్ పాయల్ బాజే 'దో ఆంఖే బారా హాత్', 'నౌరంగ్' "గుడ్డి" ముఖ్యమైనవి.

శ్రీ దేశాయి ఇటీవల "స్టేట్ మ్యూజిక్ డైరెక్టరేట్" గౌరవ చీఫ్‌గా నియమితులైనారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ జోహార్లు

"శ్రీ దేశాయ్ మనకిక లేరు. అయితే వారికి అంకితంచేస్తూ ఆయన ఆలపించిన పాటద్వారా ఆయన చిరకాలం మనతోనే వుంటారు అని శ్రీ వసంత దేశాయ్‌కి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ జోహార్లు అర్పించారు.

హత్యచేసి నగలు అపహరించిన వ్యక్తికి జీవిత ఖైదు

చిత్తూరుజిల్లా సెషన్స్‌జడ్జితీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, డిసెంబరు 23—చిత్తూరు చాపడిపేరిలోని ముదుగేరి ముదలి కుమారుడు వెంగముత్తు, ముదలిని హత్యచేసి 14 వేలరూపాయల విలువగల బంగారు నగలు వగైరా అపహరించిన నేరానికి చెంగల్‌పట్ జిల్లాలోని పేట కండ్రిగపట్టి పేట గ్రామవాసి నెండిగల్ నివాసి తొలి చెంగల్ కుమారుడు చిన్నరాజుకు చిత్తూరుజిల్లా, సెషన్సు జడ్జి శ్రీ కె. వి. నారాయణరావు భారత శిక్షాస్మృతి వివిధ నిబంధనల ప్రకారం జీవితఖైదు, 3సంవత్సరాలు కఠినశిక్ష, ఒకవంద్సరం కఠిన శిక్ష విధించారు. ముద్దాయివయస్సు 22 సంవత్సరాలు. శిక్షలన్నింటిని అయిన ఎక్కువకాలం అనుభవించాలి. జిల్లా సెషన్సు జడ్జి ఈ తీర్పు నిన్న చదివారు

నేరారోపణలు 24మంది సాక్షులను విచారించారు. పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ వాసుదేవన్ ప్రాసిక్యూషను నిర్వహించారు ముద్దాయి తరపున శ్రీ కె కుమారస్వామి వాదించారు. చిత్తూరు పోలీసు డిప్యూటీసూపరింటెండెంటు శ్రీ ఎన్ నీలకంఠరావు పర్యవేక్షణలో చిత్తూరు పట్టణ రెండవ పోలీస్ స్టేషను ఎస్ ఇన్స్పెక్టరు శ్రీ ఎ. కృష్ణమూర్తి సహాయంతో ఈ అభియోగాన్ని పర్యిల్ ఇన్స్పెక్టరు శ్రీ పి. రంగన్న దర్యాప్తుచేశారు

సేల్సుమెన్ కావలెను

ప్రముఖ పత్రికలకు తాత్కాలిక సేల్సుమెన్‌గా గుంటూరు పట్టణములో పనిచేయుటకు యువకులు కావలెను. ఉత్సాహవంతులై, సమయస్ఫూర్తి, వ్యవహారదక్షత కలిగియుండవలెను.

కనీస విద్యార్హత ఎస్.ఎస్.ఎల్.సి. వయస్సు 20 సంవత్సరాల పైబడి గుంటూరు నివాసులై వుండవలెను.

అభ్యర్థులు తమ దరఖాస్తులతో 28-12-75 తేదీన మ॥ గం. 3-00 లకు C/o ఎసెప్టన్, ఉదయ శంకర్ హోటలు, గుంటూరులో స్వయంగా

తణుకు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

రె.నం. నెం. 1170/75-5 తి. 22-12-75

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా. తణుకు గ్రామ పంచాయతీ ఈ దిగువ సూచించిన అయిటములకు సీలు టెండర్లు, పంచాయతీ స్పెషల్ ఆఫీసరువారిచేగాని లేక వారి అనుమతిపొందిన మరియొకరిచేగాని గ్రామ పంచాయతీ కార్యాలయములో తి 3-1-1976 తేదీ శనివారం సాయంత్రం గం॥ 4-00ల వరకు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం గం॥ 4-30 నుండు హాజరు కాబడిన టెండర్లదార్ల సమక్షమున తెరవబడును. డిపాజిట్లు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిన విషయములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరము	ధరావతు సొమ్ము
1.	తణుకు గ్రామపంచాయతీ ఒంటి ఎద్దుతో లాగుడు తుక్కు బంతులను అనుగుణంగా కొత్త ఇనుపచేతు మరియు ఏంగిలచ్చు చేయుట మరియు మైనరు రిపేర్లు చేయుటకు	రు. 25/-
2.	తణుకు గ్రామ పంచాయతీ ఇండ్లకు దోడు నెంబరు పేట్లు మరియు వీధి పేర్లబోర్డులు పిలంరంగుపై తెలుపు అక్షరములద్వారా వ్రాయించేయగలందులకు	25/-

(సం) ఎస్. జగన్నాధరావు,
స్పెషల్ ఆఫీసరు, గ్రామ పంచాయతీ, తణుకు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 8/1975

దిగువ తెలియపర్చబడిన పనులకు సీలువేసిన టెండర్లు 5-1-1976 తేదీ గం. 15-00 ల వరకు డివిజనల్ ఇంజనీరు/బిల్డింగ్/దక్షిణ మధ్య రైల్వే/విజయవాడ వారిచే కోరబడుచున్నవి.

వ.నెం.	పనియొక్క పేరు	పనియొక్క సుమారు విలువ	ఎర్నెస్టు మనీ
	గూడూరు-విజయవాడ సెక్షన్ :	రు.	రు.
1.	వెంకటాచలం మరియు మనుబోలు స్టేషన్ (NR 5)ల మధ్య ప్రస్తుతం వున్న నెం. 105 లెవల్ క్రాసింగ్‌కు బదులుగా కి.మీ. 153/3 4 వద్ద ఆర్ సి సి. వీమ్స్ మరియు సబ్‌వే (సబ్‌వే రోడ్-ఓవర్ బిడ్జి- 2/13 71 M. Skew (2×9, 695 M Sq)	4,10,000/-	10 250/-

టెండరు పారములు-స్వయంగా పొందగోరినచో టెండరు పేపర్లు సెట్ ఒకటికి రు. 10/-లు తి 3-1-75 తేదీ గం. 15.00 ల వరకు పోస్టుద్వారా పొందగోరినచో 30.12.75 తేదీ గం. 15-00 ల వరకు రు. 12/- లు చీఫ్ కామర్షియల్ డిపార్టుమెంటు, దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్ మరియు డివిజనల్ కామర్షియల్ మేనేజరు, పి. విజయవాడ. హుబ్లీ మరియు షోలాపూర్ లేదా దక్షిణ మధ్యరైల్వేలోని ఎన్క్వైరీ మాస్టరుకైనా చెల్లించి. అందుమీదట పొందిన రశీదు టెండరు పారములకొరకు పెట్టుకొనే అర్జీతనతోపాటు జతపరచి-దిగువ పంతకముదారుని కార్యాలయము నుండి పొందవచ్చును.

ఈ కార్యాలయమునకు నేరుగా చెల్లింపరాదు. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడదు.

ఎర్నెస్టుమనీ 5-1-1976 తేదీ గం 14.00ల లోపు డిపాజిట్ చేయాలి.
టెండరు 5-1-1976 తేదీ గం. 15.30 లకు తెరువబడును.

డివిజనల్ ఇంజనీరు,
బిల్డింగ్ / విజయవాడ

PUB 387/75-76

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు
ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

దిగువ తెలియపరచబడిన పనులకొరకు విడివిడిగా సీలువేసిన టెండర్లు అనుభవములు కంట్రాక్టర్లనుండి పనుల కెదురుగా తెలియపర్చబడిన లేకేలలో మ॥ గం. 3-00 ల వరకు కోరబడుచున్నవి.

వ. నెం.	పనియొక్క పేరు	ఎస్టిమేటు విలువ —	టెండరు తీసుకొనుటకు గడువు —	టెండరు ఫారము —
1.	పన్-ఎన్-సీ లాంక్షన్‌కు పోయేదారి రామకృష్ణ మిషన్ లాంక్షను నుండి సుమారు 1 కి. మీ. దూరము టిబ్ రోడ్ వెడల్పు చేయుట రీచ్-I	4,57,100/-	30-12-75	25-00
2.	—డిటో— రీచ్-II	4,57,100/-	30-12-75	25-00
3	మునిసిపల్ స్టేడియంనకు ఎదురుగా వున్న ప్రాంతం లెవలింగ్ మరియు హార్డ్ పర్సేసింగ్ చేయుట మరియు షెడ్లు నిర్మించుట (72 Nos. గ్రౌండ్ ఫ్లోర్)	13,21,500/-	2-1-76	50-00
4	మునిసిపల్ స్టేడియమునకు ఎదురుగా వున్న ప్రాంతంలో రెస్టారెంట్, పర్సేస్ డ్రెయిన్లు, స్టాలు బాల్ డ్రెయిన్, వెట్టిక్ టాంక్ ఎర్పాటు చేయుట	2,03,200/-	2-1-76	25-00
5.	హౌరా బ్రిడ్జి సమీపంలో ట్రాఫిక్ లాంక్షన్ పెడెస్ట్రియన్ చేయుట	59,250/-	2-1-76	10-00

టెండర్లు పైన తెలియపర్చబడిన తేదీలలో మ॥ గం. 3-05ల తర్వాత అప్పటికి హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు తెరచుటకు నిర్ణయించబడిన తేదీలలో టెండరు పేపరు జారీచేయబడదు. పైన పేర్కొన్న తేదీ, సమయము తర్వాత చేరు టెండర్లు ఎక్షీకరించబడవు. టెండరు పారముల కొరకు ఈ మధ్యనే పొందిన సాల్వెన్సీ సర్టిఫికెట్లు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లతోపాటు టెండరుదార్లు తాము ఈ తరహా పనులను చేసి వున్నట్లుగా ధృవపత్రములు దాఖలుచేయాలి. సంస్థలు అయినచో పైనాబోలోపాటు పార్టనర్‌షిప్‌డీడ్ కూడా దాఖలుచేయాలి.

టెండరు పెట్టదలచుకొన్నవారు పైన తెలియపర్చబడిన అర్హత సర్టిఫికెట్లు (అలాగే ఎన్ఎ:385) వారికి చెల్లించి అందుమీదట పొందిన రశీదు (అలాగే ఎన్ఎ:385) వారికి చెల్లించి అందుమీదట పొందిన రశీదు. టెండరుపారముల కొరకు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టుట్రస్టు విశాఖపట్టణం వారికి పెట్టుకొనే దరఖాస్తుకు జతపర్చాలి. పోస్టుద్వారా క్రింద రు. 10/-లు అదనంగా చెల్లించినట్లయితే టెండరు టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడును. టెండరు డాక్యుమెంట్లు మరియు పోస్టలు ఛార్జీల క్రింద చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

చీఫ్ ఇంజనీర్

గోగు పంట ఉత్పత్తిదార్ల ఇబ్బందుల పరిష్కారానికి కృషి

ఆమదాలవలసజూట్ కార్పొరేషన్ చైర్మన్ హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, డిసెంబరు 23— జూట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వైద్యనాథన్ నేషనల్ జూట్ కార్పొరేషన్ లిమిటెడ్. ఆశయాలగురించి ప్రస్తావించి, కార్పొరేషన్ సమస్యలు సమావేశపై చర్చలు జరపడమే కాక, గ్రామంలోని పేద మెస్టా (గోగు) ఉత్పత్తిదారులతో సమావేశం సంతరించి వారి సమస్యలను పెంపొందించుకొని వారి సమస్యల పరిష్కారానికి, రైతుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయడమే వారి ధ్యేయమని అన్నారు.

ఆమదాలవలసలో మొన్న జరిగిన గోగు ఉత్పత్తిదారుల సభలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాలను తెలియజేశారు.

మెస్టా ఉత్పత్తిదారులసమస్యల పరిశీలనకై తాను ఇంతవరకు బెంగాల్ ఉత్తర, దక్షిణ ప్రాంతాలు బీహార్; ఒరిస్సా, త్రిపుర రాష్ట్రాలలో పర్యటించినట్లు, మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌ను సందర్శిస్తున్నట్లు శ్రీ నేన్ తెలిపారు.

పేదరైతులను దూరాన్నుండి చేరవచ్చుకులను దోపిడీచేసి, వారిని వివిధ రీతులలో పీడిస్తున్నారని అన్నారు. రైతులను దళారుల దోపిడీనుండి విముక్తి కల్పించడానికి జూట్ కార్పొరేషన్ జూట్ వ్యాపారాన్ని చేపట్టి రైతులవద్ద కొన్న ఉత్పత్తులకు సరియైన ధరకట్టి అప్రకారంవారికి డబ్బు చెల్లిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

అయితే, రైతులకు కార్పొరేషన్ పథకపరి సౌకర్యాలు కల్పించలేదని శ్రీ నేన్ చెప్పారు.

రైతులకు తగు ఆర్థిక సహాయం ప్రభుత్వం లభించేటట్లు చేయడానికి తాను ఇటీవల రాష్ట్రముఖ్యమంత్రితోను, వ్యవసాయ శాఖ మంత్రితోను సంప్రతింపులు జరిపానని, వారు అందుకు అంగీకరించినూ ప్రభుత్వం నుంచి రైతులకు తగు సహాయం అందేటట్లు చూస్తామని తనకు హామీ యిచ్చారన్నారు.

పరిషత్ పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు అధ్యక్షతవహిస్తూ, మెస్టా పంట రాష్ట్రంలో ప్రాముఖ్యం కలిగిన ఒక వాణిజ్య పంటగా పేరుపొందిందని, ఈ పైర్లను రెండు-రెండున్నర లక్షల ఎకరాలు వేస్తున్నారని, 4.5 లక్షల టన్నుల మెస్టాదార (గోగుదార) ఉత్పత్తి అవుతున్నదని అన్నారు.

మెస్టా (గోగు) పంట జనుము పంటకు ప్రత్యామ్నాయ పంట కావడంవల్ల, దానికి మిల్లులలో గిరాకి వున్నదని శ్రీ రాజగోపాలరావు పేర్కొన్నారు. అయితే, గోగుపంట పండించే రైతులకు గోగు సాగువల్ల ఎలాంటి ప్రయోజనం వుండడం లేదు అని అందుట గోగు ఉత్పత్తుదారులు దాల్ల వ్యవస్థాయిలో వుండడమే ముఖ్య కారణం అని అంతేకాక ఈపంట పండించే రైతుల ప్రయోజనాలపట్ల మిలల యజమానులు ఎలాంటి శ్రద్ధ వహించడం లేదని అన్నారు. ఈ పరిస్థితి ఇది వరంగా ఇకముందు కూడా కొనసాగితే గోగు పంట పండించే రైతులు దానికి వ్యతిరేకత చెప్పే పరిస్థితి ఏర్పడగలదని శ్రీ రాజగోపాలరావు హెచ్చరించారు. పేదరైతులకు వాణిజ్య పంటల విషయంలో జరిగిన ఎర్పాట్లు దీనికి కూడా వర్తించజేయాలని ఆయన కోరారు. గోగు పంట పండించే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులగురించి ఆయన ప్రస్తావించి బాటి పరిష్కారానికి పత్రం చదివి తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తూ కొన్ని సూచనలు చేశారు.

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. కృష్ణంరాజు మాట్లాడుతూ, గోగు నార విలువగాదికై శ్రీకాకుళంలో ఒక స్పెన్ ఫ్యాక్టరీ ప్రారంభించడం అవసరం అని అన్నారు.

సాలూరులో ఒక జూట్ మిల్లు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఆయన చెప్పారు.

ఆమదాలవలస జూట్ పరిశోధన కేంద్రం రిపోర్టు ఆఫీసర్ శ్రీ పి. అప్పారావు జూట్ కార్పొరేషన్ చైర్మన్‌కు స్వాగతం చెప్పారు.

ఈ సభకు శ్రీకాకుళం జిల్లాలోని 200 మంది మెస్టా ఉత్పత్తిదారులు హాజరయ్యారు. జూట్ కార్పొరేషన్ మార్కెటింగ్ మేనేజరు శ్రీ జె. సి భట్టాచార్య వందన సమర్పణ చేశారు.

కొత్త ఆర్థిక కార్యక్రమంపై కోరాడ బృందం నృత్య నాటిక ప్రదర్శన

స్థానిక మునిసిపల్ హైస్కూలు క్రీడా స్థలంలో గత 18 వ తేదీన కేంద్ర క్షేత్ర ప్రచార శాఖ యూనిట్ ఆధ్వర్యాన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంపై నాట్యాచార్య కోరాడ నరసింహారావు బృందం వారి నృత్యనాటిక ప్రదర్శనం జరిగింది.

ప్రదర్శనానికి ముందు రాష్ట్ర పిడియం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి యాదవుడు ప్రేక్షకుల నుద్దేశించి ప్రసంగిస్తూ, ఈ కొత్త ఆర్థిక కార్యక్రమాన్ని వివరించేందుకు ఉపకరించిన ఈ మాదిరి సాంస్కృతిక కార్యక్రమాలు రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో నిర్వహించడం అన్నారు. ఆర్థిక కార్యక్రమం అమలుకు తోడ్పడవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నృత్య ప్రదర్శనకు హాజరయిన ప్రముఖులలో పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు వున్నారు. జిల్లా ప్రచార శాఖ అధికారి శ్రీ ఎం వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

13 వ తేదీన ఆమదాలవలసలో శ్రీ కోరాడ బృందంవారి నృత్య ప్రదర్శనలు కొనసాగింది.

రాష్ట్ర కార్మిక మంత్రికి శ్రీ శయన యువజన సంఘం విజ్ఞాపన పత్రం

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్యకు శ్రీకాకుళం డాక్టర్ పాహెల్ పేటలోని శ్రీ శయన సంఘం తరపున సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. మోహన్‌రావు ఇటీవల అందచేసిన ఒక విజ్ఞాపన పత్రంలో శ్రీ శయన తులస్తులను గుర్తించి బదిలీ తొగల తాబిలాలు చేర్చాలని కోరారు. డాక్టర్ పాహెల్ పేటలోని శ్రీ శయన తులస్తులను అర్థికంగా వెనుకబడినవారుగా పరిగణించి, వారికి ఇళ్ళ స్థలాలు యివ్వాలని వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన మంత్రికి విజ్ఞప్తిచేశారు.

"స్వర్గం నరకం" చిత్రంపై వ్యాస రచన పోటీ

నెల్లూరు, డిసెంబరు 23— "స్వర్గం నరకం" చిత్రంపై నెల్లూరు ఫిలిం క్రిటిక్స్ అకాడమీ (నెప్కా) వారు వ్యాసరచన పోటీని నిర్వహిస్తున్నారు ఎగ్జిబిటర్ డి సింబరు 30 లోగా అందేటట్లు 'నెప్కా' ఎన్. బి. విజి. నెల్లూరు-1 కు పంపాలి.

విజేతలకు 30వ తేదీ రాత్రి టెలిగ్రాం ద్వారా తెలుపబడుతుంది. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుంటాయి. బహుమతులు జనవరి 1న ఉదయం 11 గంటలకు నెల్లూరులో 'నెప్కా' ఏర్పాటుచేస్తున్న "స్వర్గంనరకం" చిత్రం యూనిట్ అభినందన సభలో చిత్రంలోని కారంచే బహూకరించబడుతాయి.

గుంటూరు జిల్లా సంగం డాక్టర్ మూడీలో ఆంధ్రబ్యాంకు కొత్తశాఖను ప్రారంభోత్సవం చేస్తున్న శ్రీపతి లక్ష్మీరమణరావు

దుర్బలవర్గాలకు ఇచ్చిన భూముల వినియోగంపై సర్వే

కడపలో ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, డిసెంబరు 23— ఇక్కడ రోడు భవనాలశాఖ గెస్టుహౌస్ ఆవరణలో ఇటీవల జరిగిన సభలో రాష్ట్ర ఆర్థిక సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీపిడతల రంగారెడ్డి హరిజనులు తదితర దుర్బల వర్గాల వారికి ఇళ్ళస్థలాలు, వ్యవసాయభూముల పట్టాలను పంపిణీచేశారు.

తదుపరి ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో వి దుర్బల వర్గాల వారికి ఇంతవరకు 12 లక్షల ఎకరాలు ప్రభుత్వం భూములను పంపిణీచేసిందని, అయితే, ఆ భూములు పొందినవారిలో ఎంతమంది వాటిని వినియోగించుకొని వాటి వలసాయాన్ని ఎంతవరకు అనుభవిస్తున్నారన్నదే ప్రశ్న అని అన్నారు.

ఈ భూములు పొందిన వారు వాటిని ఎంతవరకు సాగులోకి తీసుకొనిరాగలిగారన్నది ఇంకా తేలలేదు అని ఆయన అన్నారు. రాష్ట్రంలో జాతీయంచేయబడిన బ్యాంకులు లేక సహకార బ్యాంకులు ఈ వర్గాలవారికి భూములను మెరుగుపరచడానికి ఆర్థికంగా ఇతోధిక సహాయం చేశాయని మంత్రి శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలోని దుర్బలవర్గాల వారికి ఇచ్చిన వ్యవసాయ భూముల విషయంలో వినియోగంలోను, లేక వినియోగంలో లేకుండావున్న వాటి లెక్కల వివరాలు అందుబాటులో లేవని ఆయన చెప్పారు.

దుర్బల వర్గాలవారికి భూములు కేటాయించబడిన ప్రదేశాలు కొన్ని గ్రామాలను ఎన్నికచేసి వాటిలో భూములను పొందిన ఈ వర్గాలవారు ఎంత వరకు అనుభవిస్తున్నారో వివరాల సేకరణకై కార్యాలయ పద్ధతులలో సర్వే జరిపించాలని మంత్రి శ్రీ పి రంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, పరిషత్తుల చైర్మన్లను కోరారు.

దీనివల్ల భూముల పంపిణీ, తదుపరాయ పరిస్థితులు, వాటి కారణాలు వెలుగులోకి రాగలవని ఆయన అన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని బాధ్యత కలిగిన అధికారులు, ఆసక్తికారులు క్రమపద్ధతిలో నిర్వహించడం అవసరం అని మంత్రి చెప్పారు. ఈ సర్వేలో వ్యవసాయ భూములు పొందిన దుర్బల వర్గాలవారు భూములను సాగులోకి తీసుకొనిరావడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు దృష్టికి రాగలవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో దుర్బలవర్గాలవారికి ప్రభుత్వం భూముల పంపిణీ కార్యక్రమం 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులోకివాకముందు నుంచి కొనసాగుతున్నదని, ఈ భూములతోపాటు ఇళ్ళస్థలాల పంపిణీచేయడం కూడా జరుగుతున్నదని ఆయన పేర్కొంటున్నారు.

ఏజెన్సీ ప్రాంతాలలో అలైతిన ఇళ్ళ కొరత సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని, రాష్ట్ర హౌసింగ్ బోర్డు ద్వారా చౌక ఇళ్ళ నిర్మాణం జరపడానికి చర్యలు తీసుకోవాలన్న ఆదేశాలు ప్రభుత్వం వున్నదని మంత్రి చెప్పారు.

కడప జిల్లాలోని సన్నకారు, చిన్న రైతుల జీవన పరిస్థితుల పెంపుగురించి సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ సంస్థ చేపట్టే కార్యక్రమాల గురించి ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధికారులకు కొన్ని సూచనలు చేశారు.

సభకు కడప కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి అధ్యక్షతవహిస్తూ జిల్లాలో ఒకే రోజున దుర్బలవర్గాలవారికి 49 వేల ఇళ్ళస్థలాలు పట్టాలను పంపిణీచేసిన జాతీయ స్థాయిలో జిల్లా ఒక రికార్డును సృష్టించిందని అన్నారు. ఇక ముందు కూడా ఇదేవిధంగా ఇక్కడి భూములు పంపిణీ కార్యక్రమం కొనసాగగలదని ఆయన చెప్పారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి కడప కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి కృషిని ప్రస్తుతించారు.

తదుపరి కడప జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి మాట్లాడారు. జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎం. ఎస్. నిదేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

బ్యాంకు ఋణాల పంపిణీ

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి గత 19న ఇక్కడ జరిగిన సభలో జిల్లాలోని వివిధ దుర్బలవర్గాల వారికి స్టేట్ బ్యాంకు, సిండికేట్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు సంయుక్తంగా చేసిన ఋణాలకు సంబంధించిన లాంఛన ఉత్తరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దుర్బలవర్గాల వారికి ఈ విధంగా తోడ్పడుతున్నందుకు బ్యాంకుల అధికారులను అభినందిస్తూ ఇదే విధంగా ఇకముందు కూడా ఈ వర్గాల వారికి సహాయ సహకారాలు అందచేయవలసిందిని వారిని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సహాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక వనరుల పంపిణీలో భూదానకార్యకర్తలతోడ్పాటు

యాదగిరిగుట్టలో మంత్రి శ్రీ నరసారెడ్డి విజ్ఞప్తి

భువనగిరి, డిసెంబరు 23— ఆర్థిక వనరుల సమాన పంపిణీకి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు భూదానోద్యమ కార్యకర్తలు సహకారం ఎంతేని అవసరమని భూదాన రజతోత్సవం పండుగ సందర్భంగా నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా యాదగిరిగుట్టలో ఏర్పాటుచేసిన రెండు రోజుల భూదాన కార్యకర్తల రెండవ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తూ మొన్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి విజ్ఞప్తిచేశారు.

శ్రీ నరసారెడ్డి తమ ప్రసంగంలో పిఠి. విజయాతీ. బ్యాంకింగుతో పనిచేసే కార్యకర్తలకు అనతికాలంలోనే గొప్పవి సమ్యాదనలు ప్రాప్తిస్తాయని భూదాన కార్యక్రమ లక్ష్య సిద్ధికి పెద్దమంది అంకితభావంతనిని అవసరం వున్నదని, నిస్వార్థహృదయంతనిని అవసరం వున్నదని చెప్పారు.

పేదలకు, సమాజ స్థాపనకు భూదాన కార్యకర్తలు అవిరళమైన కృషి చేయవలెనని, సమస్యల పరిష్కారం, ఆర్థిక, రాజకీయ, మానసిక మార్పులు అత్యంత అవసరమని వక్కాణించారు.

80 శాతం ప్రజలు పనుగడకోసం భూమిని ప్రధాన ఆధారంగా చేసుకున్నారని, 65 శాతం భూమి కేవలం 16 శాతం జనాభా చేతిలో వుండిగా, 35 శాతం భూమి మాత్రమే 84 శాతం మంది చేతిలో వున్నదని. ఈ పెద్ద అగాధం త్రేతాయుగ రాజ్య స్థాపనకు గట్టి అవరోధంగా వున్నదని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ గాంధి స్మారక నిధి అధ్యక్షులు శ్రీ కేతిరెడ్డి కోదండరామిరెడ్డి కిరిరాధిపతిగా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ భూదాన బోర్డు అధ్యక్షులు శ్రీ సి. పి. బారి కిరి లక్ష్యాలను వివరించారు. భూదాన పాదయాత్ర బృందంనాయకులు శ్రీ జి. మాణిక్యరావు తమ పర్యటనానుభవాలను తెలియచేశారు. శ్రీ ఆర్. కె రాం కూడా మాట్లాడారు.

భువనగిరి భూదాన రజత జయంతి ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ కె. పురుషోత్తమరెడ్డి తొలుత స్వాగతంపలికారు.

నల్లగొండజిల్లా, జిల్లా కలెక్టరు శ్రీ ఎం. నారాయణరావు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ రవీంద్రనాథ్, చర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ పురుషోత్తంరెడ్డి, భువనగిరి కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు టి. లక్ష్మారెడ్డి ప్రభృతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యానగరం

ఇటీవల నెల్లూరు జిల్లా విద్యానగరం ఎర్రిభ్యాత కవి శ్రీ నరాల రామారెడ్డి ఎస్. టి. కె ఆర్ సైన్స్ ఆర్ట్స్ కాలేజీలో తెలుగు సారస్వత సంఘం ఆధ్వర్యాన అష్టావధానం చేశారు. కళాశాల వ్యవస్థాపకులు "ఎడ్మశ్రీ" నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి అవధానిని సన్మానించారు.

నంద్యాల సూపర్ బజార్ అభివృద్ధి

ఋణసేకరణకై తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, డిసెంబరు 23— నూనపర్ బజారులో ఆదుకు ఉద్యోగుల వినియోగంపై నిన్న ఇక్కడి జరిగిన సంధి సూపర్‌బజారు డైరెక్టర్ల బోర్డు సమావేశంలో పెద్ద గందరగోళం జరిగింది.

పబ్లికలెక్టరు శ్రీ ప్రియదర్శిదాస్ ఉద్యోగులను వినియోగించడంపై సమావేశంలో వివాదం చెలరేగింది.

వినియోగకాలలో హరిజనులకే ప్రాముఖ్యం ఇవ్వాలని డైరెక్టరు సూచించారు. అందుమీదట పబ్లికలెక్టరు మూడు వినియోగకాలను రద్దు చేసి అభ్యర్థులను నిర్ణయించడానికి ఏడుగురు సభ్యులతో కమిటిని నియమించారు.

ప్రభుత్వం నుంచి 3 లక్షలు, కె డి సి. బ్యాంకు నుంచి 50 వేలు, స్టేట్ బ్యాంకు నుంచి 50 వేల ఋణం తీసుకొనడానికి డైరెక్టర్లు తీర్మానం ఆమోదించారు.

అనంతరం పబ్లికలెక్టరు సూపరు బజారులో ఆహారధాన్యాల పిడాగానికి శ్రీమతి ప్రియదర్శిదాస్ పక్షి విభాగానికి పారంభోత్సవం చేశారు.

విశాఖపట్నం సెంట్రల్ జైలు అనధికార విజిటర్లు

హైదరాబాద్, డిసెంబరు 23— రాష్ట్ర ప్రభుత్వం, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు ఈక్రిందివారిని అనధికార విజిటర్లుగా నియమించింది:

పబ్లిక్ డాక్టర్ ఎస్. రామారావు (మాజీ డి ఎం.ఓ.) దేవన్ సూర్యనారాయణ (జిల్లా హరిజన సేవక్ సంఘం కార్యదర్శి) ఎస్. సోమయాజులు (అడ్వకేట్) డి. సత్యనారాయణ (యువజన కాంగ్రెస్ అధ్యక్షులు) డాక్టర్ రామసుబ్బారావు (మాజీ డి.ఎం.ఓ.) శ్రీమతి కుంతలా నాయర్ (రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి) శ్రీమతి యు. లక్ష్మీరఘురామ్ (అనకాపల్లి రఘురామ్ పోలీస్ యజమానురాలు).

తిరుపతిరావు మృతికి శ్రీ నివర్తి సంతాపం

హైదరాబాద్, డిసెంబరు 23— శాసన మండలి సభ్యుడు శ్రీ ఆర్. తిరుపతిరావు మృతిపట్ల (గుండె సంబంధం వ్యక్తం చేస్తూ లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ పి వర్తి వెంకటసుబ్బయ్య మొన్న కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

ఇక్కడి ఒక ఎక్కడన చేశారు.

శ్రీ తిరుపతిరావు మొన్న కాకినాడలో మరణించారు.

శ్రీ రావు మృతివల్ల రాష్ట్రమునకు గొప్ప నష్టం వాటిల్లినట్లు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య పేర్కొంటూ ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

నిజామాబాద్‌జిల్లాలో ఆరు సూత్రాల పథకం నిధులు

—ఖర్చు చేయడం లేదని విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, డిసెంబరు 23— ఆరు సూత్రాల ప్రణాళిక అమలుకు ఉద్దేశించిన నిధి చర్యలను తీసికోవడం లేదని, కేటాయించిన నిధులను ఖర్చుచేయడం లేదని తెలియవచ్చినది.

తెలంగాణా ప్రాంతం అభివృద్ధికరంగా చెయిరుమన్ శ్రీ పి. జగన్నాథరావు అధ్యక్షతన నిజామాబాద్‌లో ఇటీవల జరిగిన ఆరు సూత్రాల ప్రణాళికలో సంబంధించిన జిల్లా అధికారుల సమావేశంలో, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంలో జరుగుతున్న పెంచకొడితనాన్ని తీవ్రంగా విమర్శించడం జరిగినది.

నిధుల కొరతవల్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగడం పరిపాటి. కాబట్టి పెంజూరైన లక్షలాదిమందులను ఖర్చు పెట్టకుండా ఏదో కుంటిసాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని కఠినమైన విమర్శ వచ్చినది.

చిన్న నీటివనరుల అభివృద్ధికి కేటాయించిన రు 4,69,000లలో రు 1,03000 మాత్రమే ఖర్చయినది.

పామాజక పాపుల త్రవ్వకానికి మంజూరైన రు 1,35,000లలో రు 50,011లు మాత్రమే ఖర్చు అయినది.

మండలీటీ పాపుల త్రవ్వకానికి మంజూరైన లక్ష రూపాయలలో రు 15,286లు మాత్రమే ఖర్చు అయినది.

గ్రామీణ విద్యుదీకరణకు, పరిశ్రమల స్థాపనకు కేటాయించబడిన రు 5,56,000; రు 53,000లు మొత్తం ఖర్చుకాలేదు.

దీనివల్ల భూముల పంపిణీ, తదుపరాయ పరిస్థితులు, వాటి కారణాలు వెలుగులోకి రాగలవని ఆయన అన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని బాధ్యత కలిగిన అధికారులు, ఆసక్తికారులు క్రమపద్ధతిలో నిర్వహించడం అవసరం అని మంత్రి చెప్పారు. ఈ సర్వేలో వ్యవసాయ భూములు పొందిన దుర్బల వర్గాలవారు భూములను సాగులోకి తీసుకొనిరావడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు దృష్టికి రాగలవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో దుర్బలవర్గాలవారికి ప్రభుత్వం భూముల పంపిణీ కార్యక్రమం 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులోకివాకముందు నుంచి కొనసాగుతున్నదని, ఈ భూములతోపాటు ఇళ్ళస్థలాల పంపిణీచేయడం కూడా జరుగుతున్నదని ఆయన పేర్కొంటున్నారు.

ఏజెన్సీ ప్రాంతాలలో అలైతిన ఇళ్ల కొరత సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని, రాష్ట్ర హౌసింగ్ బోర్డు ద్వారా చౌక ఇళ్ల నిర్మాణం జరపడానికి చర్యలు తీసుకోవాలన్న ఆదేశాలు ప్రభుత్వం వున్నదని మంత్రి చెప్పారు.

కడప జిల్లాలోని సన్నకారు, చిన్న రైతుల జీవన పరిస్థితుల పెంపుగురించి సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ సంస్థ చేపట్టే కార్యక్రమాల గురించి ఆయన ప్రస్తావించారు. ఈ సంద

పర్షియన్ సింధుశాఖ దేశాల పెట్టుబడులకు అవకాశాలు

ఢిల్లీలో ప్రధాని ప్రత్యేక ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 23— తమ లను అరబ్ దేశాలు ఎలా పరిగణిస్తున్నదనే విషయాన్ని పర్షియన్ సింధుశాఖ దేశాలు వినియోగించుకోవడానికి అవకాశాలు ఎక్కువగా వున్నాయని ప్రధాన మంత్రి ప్రత్యేక ప్రతినిధి శ్రీ మహమ్మద్ యూనస్ చిన్న ఇక్కడి చెప్పాడు.

ఢిల్లీ టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన అలా వివరించాడు. కొలది సంవత్సరాలలోనే ఈ పెట్టుబడులవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం కాగలదని మరొక దేశంలో పెట్టే పెట్టుబడులవల్ల ఎంత ప్రయోజనం కలుగుతుందో అంతే లాభాలు ఇండియాలో వినియోగంవల్ల సింధుశాఖ దేశాలకు లభించగలవనికూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ యూనస్ ఇటీవల పశ్చిమదేశాలలో కొన్ని దేశాలు, అమెరికాలో ఇటీవల పర్యటించాడు.

ఉపఖండంలోని ఇటీవల పరిణామా

ఇమ్మంలో 45 పేలుడు పదార్థాల పేలుళ్లతో నిర్మించిన కర్మాగార మహిళా మండలి భవనానికి ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రి శ్రీ దళపాలు వెంకట్రావుపు కూడా పాలాలో చూడవచ్చు.

"పాలస్తీనా ప్రజల హక్కులను గుర్తించాలి"

ఇజ్రాయెల్ కు పోప్ పాల్ విజ్ఞప్తి

వాటికన్ సిటీ, డిసెంబరు 23— పాలస్తీనా ప్రజల హక్కులను, వారి ఆశలను గుర్తించడం ద్వారా పశ్చిమాసియాలో శాంతి నెలకొనడానికి తోడ్పడవలసిందిగా ఇజ్రాయిల్ కు పోప్ పాల్ విజ్ఞప్తి చేశారు.

క్రిస్మస్ పండుగ్వలో అయిన ఒక సందేశం పంపుతూ పాలస్తీనా సమస్యకు సంబంధించి ఇజ్రాయిల్ గుర్తించాలని కోరారు.

"తూర్పు టిమోర్ నుంచి వెంటనే సేనల ఉపసంహరణ జరగాలి": ఇండోనీసియాకు భద్రతా సంఘం విజ్ఞప్తి

న్యూయార్క్, డిసెంబరు 23—పోర్చుగీస్ టిమోర్ నుంచి తన సేనలన్నింటిని "సాధ్యమైనంత త్వరగా" ఉపసంహరించుకొనవలసిందిగా భద్రతా సంఘం ఏకగ్రీవంగా నిన్న ఇండోనీసియా ప్రభుత్వాన్ని కోరింది.

తూర్పు టిమోర్‌లో పరిస్థితి స్వయంగా పరిశీలించడానికి వెంటనే ఆ ప్రాంతానికి ప్రత్యేక ప్రతినిధిని పంపవలసిందిగా సమితి కార్యదర్శి కుర్ట్ వాల్డ్‌హైమ్‌ను భద్రతా సంఘం అభ్యర్థించింది.

ఆ ప్రత్యేక ప్రతినిధి నివేదికను పరిగణనలోకి తీసుకొని భద్రతా సంఘానికి సాధ్యమైనంత త్వరలో నివేదిక సమర్పించవలసిందిగా కూడా వాల్డ్‌హైమ్‌ను భద్రతా సంఘం కోరింది.

టిమోర్ ప్రాంతం సమస్య శాంతి పరిష్కారానికి పూర్తిగా సహకరించవలసిందిగా దానిలో సంబంధం గల అన్ని పక్షాలను పోర్చుగల్, ఇండోనీసియా ఆ ప్రాంతంలోని వర్గాలను-భద్రతా సంఘం కోరింది.

ఆలీన దేశాలు సమర్పించి ప్రతిపాదించిన మసాయిదాను భద్రతా సంఘం ఆమోదించింది. తన బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడంలో విఫలమైనందున పోర్చుగల్‌ను విమర్శిస్తూ, టిమోర్‌నుంచి తన సేనలను వెంటనే ఉపసంహరించుకొనవలసిందిగా ఇండోనీసియాకు విజ్ఞప్తి చేశారు.

భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానం ఇండోనీసియాకు అనుకూలంగా వుంది. టిమోర్‌లో సమితి కార్యదర్శి తన ప్రతినిధిని ఎప్పుడు ఎంపాలో ఆ తీర్మానంలో పేర్కొనలేదు.

భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానాన్ని సమితి కార్యదర్శి వెంటనే పరిశీలించగలమని సమితి వర్గాలవారు తెలియజేశారు.

సుదీర్ఘంగా అంతరంగిక సంప్రతింపులు జరిపిన తర్వాత భద్రతా సంఘం భారత కాలమానం ప్రకారం నేటి అర్ధరాత్రి 1-30 గంటలకు సమావేశమై ఈ తీర్మానంచేసింది.

ఈ తీర్మానాన్ని భద్రతాసంఘ సంఘ్యదేశం ఇరాన్ రిపబ్లిక్ (బిజన్) ప్రతిపాదించాడు.

అమెరికాపై పాలస్తీనా విమోచన సంస్థ ఆరోపణ

బీరూట్, డిసెంబరు 23— లిబియాలో పెట్రోలు ఎగుమతిచేసే దేశాల మంత్రుల అపహరణ వెనుక అమెరికా, ఇజ్రాయిల్ కలవని పాలస్తీనా విమోచన సంస్థ ఆరోపించింది.

ఈ అపహరణ విమోచన సంస్థను అప్రతిష్ట పాలుచేయడానికే జరిగిందని పాలస్తీనా విమోచనోద్యమ సంస్థలకుస్థిత సంస్థ రాజకీయ విభాగం ప్రధానాధికారి నయీఫ్ హవాత్మా ఆరోపించాడు

ఈజిప్టు మంత్రి వివరణ

కైరో, డిసెంబరు 23—ఒపెక్ సంస్థ ఆఫీసుపై జరిగినదాడి ఈ ప్రదేశపుదృష్టిలో పెట్టుకొని జరుగలేదని ఈజిప్టు విదేశాంగ మంత్రి పాడే విన్న అన్నారు

ఆస్ట్రియన్ మంత్రి పైఖరి

జెరుసలెం, డిసెంబరు 28— మూడు రోజులవాటు ఇక్కడికు వచ్చిన ఆస్ట్రియా విదేశాంగ మంత్రి రిచెలియల్కా విన్న ఇక్కడికు వచ్చారు

అన్ని రకాల దౌర్జన్యకాండను అయన గర్హించాడు.

హర్యానాలో 71 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి

చండీఘర్, డిసెంబరు 23— హర్యానాలో ఈ ఏడాది చెరకు పంట రికార్డు స్థాయిలో పండింది. మొత్తం 71 లక్షల టన్నుల చెరకు పండింది.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి కర్నల్ మహాసింగ్ ఈ విషయం పత్రికల వారికి తెలియజేస్తూ గత ఏడాది 51 లక్షల టన్నుల చెరకు పండినట్లు చెప్పారు.

ఈ మొత్తం ఉత్పత్తిలో 16 శాతం పంచదార తయారీనిమిత్తం మిల్లులు తీసుకుంటాయి. మిగిలినది ఇండస్ట్రీ పంచదార. బెల్లం తయారీకి వినియోగిస్తారు.

రాష్ట్రంలో రోజుకు పది లక్షల కోడి గుడ్ల ఉత్పత్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 23 ఆంధ్రప్రదేశ్‌లో రోజుకు పది లక్షల కోడి గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. కోడి గుడ్ల ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలో కర్నాటక స్థానాన్ని పొందుతున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చిన్న ఇక్కడి పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

కోళ్ళపెంపకం, విద్యుద్ధక్తిరంగం పెరిగిపోయినందువల్ల అయిన పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం కోళ్ళ పరిశ్రమకు సహాయం అందించకపోతే, ముందుకు రాకపోతే, కోళ్ళ పెంపకందారులు నష్టాలు ఎదుర్కొని వలసిపోవలసి అన్నారు.

కోళ్ళ పరిశ్రమకు విద్యుద్ధక్తిని వ్యవసాయానికి ఉపయోగించే విద్యుద్ధక్తి రేటు యూనిట్‌కు 22 పైసలు చొప్పున మాత్రమే వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు శ్రీ రెడ్డి చెప్పారు. కర్నాటక ప్రభుత్వం కోళ్ళ పరిశ్రమకు వ్యవసాయ విద్యుద్ధక్తి చార్జీలనే వసూలు చేస్తున్నది

కోళ్ళమేత సబ్సిడీపైన, మార్కెటింగ్ సమస్యపైన ఉగిన ఆలోచనలు రాష్ట్ర ప్రభుత్వానికి వుండాలని ఈ పరిశ్రమలో పర్యవేక్షకులు ఎక్కువ లాభాలు పొందుతుండగా, పరిశ్రమలో పనివారు నష్టపోతున్నారని శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

కోళ్ళపరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేనిమిత్తం పౌరసరఫరాల మంత్రి, రాష్ట్ర కోళ్ళ పెంపకందారులతో రాష్ట్ర స్థాయి గోష్ఠులు నిర్వహించనున్నట్లు శ్రీ రెడ్డి వెల్లడించాడు

జనరల్ బెవూర్‌కు రాయబారి పదవి

న్యూఢిల్లీ, డిసెంబరు 23—సాయుధ దళాల మాజీ ప్రధాన సేనాని జనరల్ జి. జి బెవూర్ డెన్మార్కులో భారత రాయబారిగా నియమితులయ్యారు డెన్మార్కులో భారత రాయబారిగాఉన్న శ్రీమతి రామిన్ మినన్ ఇటలీలో రాయబారిగా నియమితులయ్యారు

ఇండియన్ రోడ్స్ కాంగ్రెసు వార్షిక మహాసభలు

హైదరాబాదు, డిసెంబరు 23— ఇండియన్ రోడ్సు కాంగ్రెస్ వార్షికసమావేశాలు వచ్చే నెల మూడవ తేదీనుంచి తొమ్మిదవ తేదీ వరకు ఇక్కడి జరుగుతాయి ఈ సమావేశాలను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభిస్తారు

వైద్య ప్రవీణుల రాక

(సంతానము లేనివారికి చక్కని సదవకాశము) వీర్యకణములు లేనివారికి, సరళుల బలహీనత పర్యవసానపురుషత్వము, శీఘ్రస్కలనము, మలబద్ధకాదులు (వి. డి. ఆర్. యల్.) మొలగుపేహ, వర్మ వ్యాధులకు పుడుపులకును, బుతుశాల, ఉకోరియా, అనేక రకముల గర్భాశయ లోపములచే సంతానము గలుగని స్త్రీలకును సంప్రదించండి **డా॥ ఐ. అంకమ్మరావు** ఎ. ఆర్. ఎ. ఎస్. పేరాలు చీరాల (పోస్టు), ప్రకాశం (జిల్లా), ఏ. పి. గారిచే ఉత్తమ వైద్యసహాయ కిరణ్ యివ్వబడును.

25-12-75 సత్తెనపల్లి-వెంకటేశ్వర భవన్ (టవరిక్లాక్ సెంటర్)
26-12-75 గుంటూరు- ఉడిపి శ్రీకృష్ణభవన్ (స్టేషన్ రోడ్డు)
27, 28-12-75 విజయవాడ-బృందావన్ లాడ్జి, (టీసెంటరు రోడ్డు)
29, 30, 31-12-75 రాజమండ్రి-అపురా లాడ్జి(గోదావరి స్టేషనుదగ్గర)

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్యము కలది)

రీజియనల్ ఆఫీసు : : విజయవాడ.

క్లియరింగ్ ఏజెంట్లు

NSC

రైలుద్వారా కార్పొరేషనకు వచ్చే కన్‌సైన్‌మెంట్స్ — క్లియరింగ్ మరియు హాండ్లింగ్ పని తీసుకొనేందుకుగాను క్లియరింగ్ ఏజెంట్లుగా నియమించిన పెండర్లు నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్. (భారత ప్రభుత్వము యాజమాన్యముకలది) రీజియనల్ ఆఫీసు, విజయవాడ వారిచే కోరబడుచున్నవి.

టెండర్ ఒకటికి రెట్లు తెలియపరచుచూ సీలువేసిన పెండర్లు (పెండరు కవరుపై "క్లియరింగ్ ఏజెంట్లు కొరకు పెండర్లు" అని వ్రాయాలి) రీజియనల్ మేనేజరు, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ప్రకాశంపాయింటు, రామవరప్పాడు పి. ఓ విజయవాడ వారికి 29-12-75 తేదీ మధ్యాహ్నం గం. 12.00ల లోపు అందునట్లు పంపాలి. అదేరోజు మధ్యాహ్నం గం. 2.00 లకు పెండర్లు తెరవబడును. క్లియరింగ్ & హాండ్లింగ్ ఏజెంట్లు విధి మరకమునకు సంబంధించి నిబంధనలు మరియు షరతులు ఆఫీసునందు. ఆఫీసు ఏపనిచేయు ఏ రోజునైనా ఉ॥ గం. 10.00. సా॥ గం. 5.00ల మధ్య పొందవచ్చును.

డా॥ కె. ఎస్ ఆర్. కె. శంకరరావు
రీజియనల్ మేనేజరు,
నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్,
విజయవాడ.

ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక చదవండి

చిట్ టెండరు నోటీసు

నెం. 16106/24-75 ది. 19-12-75

"ఖుందేదు- తొట్టపల్లూరు - పీరంకిలాటు" పాల రూటులో పాలను రవాణా చేయుటకు వీలు చేయబడిన పెండర్లు వారీ యజమానుల నుండి కోరబడుచున్నవి. రూటు పొడు దూరము సుమారు 156 కి. మీ. (రోజుకు). పెండరు షెడ్యూలు కావలసినవారు రూ॥ 10-40 పైసలు కట్టి రీజనల్ మేనేజరు మిల్క్ ఫెడరు ప్యాకరీ విజయవాడ" వారి కార్యాలయములో ఆఫీసు పని చేయు వేళలలో 19-1-76 తేదీ వరకు పొందవచ్చును. వీలు చేయబడిన పెండర్లు 20-1-76 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు శ్రీనివాసరావు అదేరోజు 4-00 గంటలకు హాజరైన పెండరరు/ వారి ప్రతినిధుల సమక్షంలో తెరవబడును. ఎట్టి కారణములు తెలుపకనే పెండర్లు రద్దు చేయు అధికారము రీజనల్ మేనేజరు కలిగియున్నారు

రీజనల్ మేజినేజరు

టెండరు నోటీసు

ఆర్ పి. నెం. 19830/75
ది. 19-12-75

రేటు- ఆహార పదార్థములు లారీల ద్వారా ఒక సంవత్సర కాలము సదివీ పట్టణ సైప్లేస్టేషను నుండి జిల్లా పరిషత్ గోదాములకు, జిల్లా పరిషత్ గోదాము నుండి 17 పంచాయతీ సమితులకు 1976—1977 వ సంవత్సరములో సరఫరా చేయుటకు సీలువేయబడిన పెండర్లు కృష్ణాజిల్లా పరిషత్ ఉపకార్యదర్శి (విద్య) గారిచే ది. 5-1-76 పొయు. త్రిమి 2-00 గంటలవరకు రిజిస్టరు పోస్టు ద్వారాగాని, స్వయముగాగాని అందచేయవలయును. దరావతుగా రు 500/-లకు (అక్షరాలా ఐదువందల రూపాయలు) మాత్రము జిల్లా పరిషత్ ఉపకార్యదర్శి (విద్య) గారికి పేర బ్యాంకుడ్రాఫ్టు జతపరచవలెను. ఇతర వివరములు షెడ్యూలులో జతపరచబడును.

2-1-76 పరియు 8-1-76 తేదీలలో కార్యాలయపు పనివేళలలో రు. 5-15 లు చెల్లించిన వారికి పెండరు షెడ్యూలు ఇవ్వబడును.

(సం) కొ. కనకం
ఉపకార్యదర్శి (విద్య)
కృష్ణాజిల్లా పరిషత్ కార్యాలయం,
దిలకలపూడి. ది. 19-12-1975.

వర్గీకృత ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

కోర్సెట్టు మరియు బనీయన్లు కొరకు నమ్మకమైన, అనుభవముగల ఏజెంట్లు కావలెను. ఎల్.ఐ.సి ఏజెంట్లు దరఖాస్తు చేయవచ్చును (వ్రాయండి

ASHOKA TEXTILES,
Bhavani 638301.

ఏజెంట్లు కావలెను

మా ఆర్డర్ నిమిత్తం కొరకు కార్డులు, వెలుపలి రంగులలో పి. వి. సి. షీట్లు, టబ్బులు, తీరలను కమిషన్ ఎత్తున ఏజెంట్లు కావలెను వ్రాయండి

The Rajkamal Textiles,
Bhavani P. O;
via, Erode

ఆయిల్ ఇంజను అమ్మకం

పంటలు పర్కింగ్ కండిషనులో గల 40 కి. వా. B.H.P. ఇంజన్లు తయారు Rabey ఆయిల్ ఇంజను అమ్మకమగును. కావలసినవారు వెంటనే వ్రాయండి.

ఇట.
శ్రీరామచంద్ర రైస్ మిల్లు,
పెదపదంలొద్దు పాలకొల్లు-534260

లెక్చరర్లు డిమాన్‌స్ట్రేటర్లకు ఎమ్. ఎస్‌సి. డిగ్రీ సౌకర్యం

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ అకడమిక్ కౌన్సిల్ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, డిసెంబరు 23— శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ శ్రీ సచ్చిదానందమూర్తి అధ్యక్షతన ఈ నెల 20న సమావేశమై కిగువ తీర్మానాలను ఆమోదించినది.

తిరుపతిలోని యూనివర్శిటీ కాలేజీలో పచ్చే విద్యా సంవత్సరం నుంచి అర్బనీ భాషలో ఒక సంవత్సరం డిప్లొమాకోర్సు ప్రవేశపెడతారు.

ఎంట్రెన్స్ పరీక్షలో అతి తక్కువ అర్హత్తులను పి. విద్యాన్ కోర్సులో ప్రవేశ ఎ. విద్యాన్ కోర్సులో చేర్చుకోవడం జరుగుతుంది.

అనుబంధ కళాశాలలోని అధ్యాపకులు ఎం.ఎస్ సి. డిగ్రీ కోర్సు చదువుకోవడానికి అనుమతించాలని సమావేశం సూత్రప్రాయంగా అంగీకరించింది, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పనిచేసే డిమాన్‌స్ట్రేటర్లు రెండు సంవత్సరాలపాటు పేపరు సెలవులలో ఆయా కాలేజీలో ప్రాక్టికల్స్ చేయడానికి ఆయా విషయాలలో లెక్చరర్లకు హాజరుకావడానికి అనుమతిస్తారు. ఇటు ఈ అధ్యాపకులకు శ్వ విద్యాలయ అనుబంధ కళాశాలలలో మూడు సంవత్సరాల అనుభవం వుండాలి

1977 సంవత్సరంలో జరిగే పరీక్షలు నుంచి డిమాన్‌స్ట్రేటర్లకు ఈ సౌకర్యం కల్పిస్తారు. అయితే వారు కోరే పక్షంలో 1976 పేపరు సెలవులలోనే లెక్చరేరిలో పని చేయడానికి 1977లో మొదటి పరీక్ష ఇవ్వడానికి అనుమతిస్తారు. ఈ కోర్సులో సమాదుబీపుకొనే డిమాన్‌స్ట్రేటర్లు, అదేతర పోస్టుగ్రాడ్యుయేట్లు విద్యార్థులు వలెనే యూనివర్శిటీకి ఒక టరమ్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది. యూనివర్శిటీ కాలేజీ రెగ్యులర్ విద్యార్థులతోపాటు మొదటి సంవత్సరం 1వ పార్టు, 2వ సంవత్సరం 2వ పార్టు పరీక్ష ఇవ్వవలసిఉంటుంది.

తమ తమ అంశాలలో 50 శాతం మార్కులు ఉన్న అధ్యాపకులు మాత్రమే ఈ కోర్సులకు అర్హులు.

లెక్చరెరీ పని అవసరం లేని విషయాలలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీకి అనుబంధమైన జూనియర్ కాలేజీల అధ్యాపకులు కూడా పి. హెచ్. డి. డిగ్రీకి రిజిస్టర్ చేసికోవచ్చు.

"తిరుపతి శోభ" పత్రిక ఆవిష్కరణ

"తిరుపతి శోభ" అనే వార పత్రికను మొన్న ఇక్కడి ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి ఆవిష్కరించారు.

ఇటువంటి చిన్న పత్రికలు స్థానిక సంఘటనల గురించి గ్రామీణ ప్రజలకు సమాచారాన్ని అందించగలవని ఆయన అన్నాడు.

శ్రీ పురికంటి కృష్ణారెడ్డి స్వాగతం చెప్పాడు శ్రీ వరదాచారి అధ్యక్షత వహించారు.

అంగోలాలో రష్యా, అమెరికాల జోక్యం

చైనా ఉపప్రధాని ఆరోపణ

పెకింగ్, డిసెంబరు 23—అంగోలాలో అంతర్యుద్ధానికి సోవియట్ యూనియన్‌పే పూర్తి బాధ్యత అని చైనా ఉపప్రధాని లీ హ్సియన్-నియన్ ఆరోపించాడు.

అధిపత్యానికి పిలాదాలలో తన ప్రత్యర్థి కన్నా తీసిపోరాదని భావనలో అమెరికా రంగంలో ప్రవేశించినదని. దక్షిణాఫ్రికా కూడా జోక్యం చేసుకొన్నదని ఆయన అన్నాడు.

సోవియట్ ప్రధాని అధ్యక్షుడు మాస్కోలో డిసెంబర్ గౌరవార్థం చైనా ప్రధాని ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు ఆదరి సమక్షంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నాడు.

చీడలేకాదు సస్యరక్షక మందులు కూడా సక్రమముగా ఉపయోగించనిచో మీ పొగాకు పంటను నాశనం చేస్తాయి.

(రైతులకు సందేశం)

మన పొగాకును దిగుమతి చేసుకొంటున్న అనేక దేశాలకు సస్యరక్షక మందుల అవశేషాలు కలిగిందే ప్రమాణం హద్దుగా తెలుసు. ఈ కారణంగా మారు దిగుమతి చేసుకొంటున్న పొగాకును అవశేషాలై పరిశీలిస్తున్నారు. అందువలన ఆమోదించిన సస్యరక్షక మందులను సరియైన గాఢత మోతాదులలో అవసరము కలిగినప్పుడు మాత్రమే ఉపయోగించి వీలైనంత తక్కువ అవశేషాలు కలిగి పొగాకును ఉత్పత్తి చేయుటయే మనకు శ్రేయస్కరము.

కొద్ది సస్యరక్షక మందులు మాత్రమే పొగాకుపై ఉపయోగించవచ్చును. ఈ కొద్ది మందుల విషయంలో కూడా హెచ్చు అవశేషాలను నమ్మకంపరు. క్లోరినేటెడ్ హైడ్రోకార్బనుకు సంబంధించిన సస్యరక్షక మందులు పొగాకుపై వాడుటకు ఆమోదింపబడ లేదు. సస్యరక్షక మందులు ఆకులపై పొడి రూపములో ఉపయోగించినదో (ఆమోదించినవి కూడా) ఈ ఆకు కొనుగోలుకు పనికిరాదని త్రిప్పి వేయటానికి దారితీయవచ్చు.

పంటపై వాడిన సస్యరక్షక మందుల కారణంగానే కాకుండా గాలి ద్వారా ఎగిరివచ్చి మీ పొలంలో పడుటవలన, ప్రక్క పొలములలో నిర్లక్ష్యముగా మందు పిచికారి చేయుట/పొడి రూపములో చల్లుటవలన కూడా మీ పొగాకులో సస్యరక్షక మందుల అవశేషాలు హెచ్చు అవుతాయి. అంతేకాకుండా హెచ్చు మోతాదులో అతి నిరోధకమైన సస్యరక్షక మందులు ఉపయోగించిన పొలములో పొగాకు పండించినప్పుడు కూడా ఆమోదింపబడని హెచ్చు అవశేషాలు కలిగిన పొగాకు దిగుబడి అయ్యే అవకాశం ఉంది.

హెచ్చరిక: పైనుదహరించిన సస్యరక్షక మందులలో మీరు ఏ మందు గురించైనా వివరములు కావలసినవారు రాజమండ్రిలో కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ వారినిగాని, ఐ.ఎల్.టి.డి. పరిశోధనా శాఖా సిబ్బందినిగాని సంప్రదించండి.

ఈ క్రింది సూత్రములను పాటించినచో పొగాకు పంటలోని సస్యరక్షక మందుల అవశేషములను తక్కువ స్థాయిలో నుంచవచ్చును.

1. చీడలు, తెగుళ్ళను నివారించే అన్ని కృషి పద్ధతులను అమలు జరపండి. వీటిలో నారు తీత అయిన వెంటనే నాడ మళ్ళను తీసి వేయుట, పొగాకు పంట అయిన తర్వాత ఎండిన కాడలను సక్రమముగా నాశనము చేయుట, పంట హార్వెస్టు, వేసవిలో పొలము దున్నుట, ఆరోగ్యమైన, బలమైన నారును ఉపయోగించుట, చీడలు, తెగుళ్ళ సోకిన మొక్కలను పొలము నుండి పెరికి నాశనము చేయుట, తలకొట్టి కడ్డ తీయుట మొదలైనవి అవలంబించి, చీడలు, తెగుళ్ళవలన కలుగు నష్టాన్ని తగ్గించవచ్చు.

2. చీడ బాగా స్వల్పంగా కనిపించినప్పుడు, అది హెచ్చుగా వ్యాప్తి చెందనప్పుడు, తొందర పడి పొలమంతా సస్యరక్షక మందులనుపయోగించవద్దు. ఉదాహరణకు లద్దె పురుగును చేతితో ఏరి నాశనము చేయవచ్చు.

3. పేనుబంక పొలములో కనిపించినచో చీడ సోకిన మొక్కలకు మాత్రమే మందు చల్లవలెను. పూర్తిగా నిర్మూలనకు సాధ్యము కాదని గమనించి నప్పుడు మాత్రమే పొలమంతా మందును వాడండి.

4. హెచ్చు మోతాదులో సస్యరక్షక మందులు ఉపయోగించే ప్రతి, మిరప చేనులు పొగ తోటకు, ప్రక్కనుంచే వాటిపై నుపయోగించే మందులు మీ పంటపై పడకుండా నుండుటకు తగు జాగ్రత్తలను తీసుకొనవలెను.

5. ఎక్కువ శాతము నాశనము కాని సస్యరక్షక మందులను హెచ్చు మోతాదులలో ఉపయోగించిన పొలములో పొగాకును సేద్యము చేయవద్దు.

6. సస్యరక్షక మందులను సరిసమానముగా పిచికారి చేయుటకు మీ స్ప్రేయర్‌ను బాగుచేసి ఉంచుకోండి.

7. పిపారస్ చేసిన కన్న గాఢముగా కాని, హెచ్చు మోతాదులో గాని అనవసరముగా ఉపయోగించవద్దు.

8. ఏదైనా ఒక తెగులు అరికట్టుటకు ఒకే సస్యరక్షక మందు అనేక పర్యాయములు వుపయోగించ వలసి వచ్చినపుడు, ఉపయోగించే యీ సస్య రక్షక మందు యొక్క అవశేషాల పరిమితిని మించకుండా యుండుటకు, అదే తెగులును అరికట్టుటకు సిపారసు చేయబడిన ఇతర సస్యరక్షక మందులతో ప్రతి పర్యాయము మార్చు చేయుచూ ఉపయోగించుట మంచిది.

9. పిచికారి చేయుటకు ముందు ఈ మందు కలిపిన ద్రవమును పూర్తిగా కలపండి. పిచికారి చేయునప్పుడు కూడా మధ్య మధ్య కలపడం మంచిది.

10. బలమైన గాలులు వీచుచున్నపుడు మందును పిచికారి చేయవద్దు.

11. మొక్కలోనికి పోయి పనిచేయు క్రిమి సంహారక మందులు (సిస్టమిక్) ఉపయోగించినపుడు మొక్క పైభాగములోని కొద్ది ఆకులకు మాత్రమే పిచికారి చేయవలెను.

12. ఆకు తీతకు, ఆఖరి సారి మందు వాడకానికి సుమారు పక్షం రోజులు భారీ ఉంచేట్టు చూడవలెను.

పొడి రూపములోనున్న సస్యరక్షక మందులను పొగాకుపై ఉపయోగించరాదు.

క్రిమి సంహారక మందులన్నియు విష పూరితము లైనవి. తగుమేర ఉత్పత్తిదారుల సలహాలను తగు జాగ్రత్తగా అనుసరించవలెను.

హెచ్చు కాలము తమ శక్తిని కోల్పోనటువంటి డి. డి. టి., టి. డి. జి., బి- హెచ్- సి., టోక్సాఫెన్, ఆల్డ్రిన్, డై ఎల్డ్రిన్, ఎండ్రిన్ మొదలైన క్లోరినేటెడ్ హైడ్రోకార్బన్ తెగకు చెందిన సస్యరక్షక మందుల అవశేషాలుగల పొగాకు అమ్ముటకు సాధ్యముకాదని గుర్తుంచుకోండి.

పూర్తి సమాచారం కోసం ఐఎల్.టి.డి. వారి విస్తరణ శాఖలో గాని, రాష్ట్ర వ్యవసాయ శాఖలో గాని సంప్రదించండి.

పొగాకు పండించే రైతుల కవసరాలకు కోసం

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

ఎంపిక చేయబడినది

ఐ.ఎల్.టి.డి. పొగాకు అభివృద్ధి వ్యవసాయ పద్ధతులకు మూలాధారము

పొగాకు పంటపై ఉపయోగించుటకు ఆమోదింపబడిన మందులకంగా జాబితాలో అత్యవసరమైన సస్యరక్షక మందులను తగు క్రింద మనకొస్తున్నాము

ఆమోదించిన సస్యరక్షక మందులు	గాఢత	మోతాదు	నిర్మూలించవలసే చీడలు, తెగుళ్ళు
ఎండోసల్ఫాన్ (కరిమాన్ 35 ఇసి.)	20 లీటర్ నీళ్ళలో 30 మిల్లీ లీటర్లు 15.20 లీటర్లు, పాలు సమయమున పోసే నీటిలో 5 మిల్లీ లీటర్లు	హెక్టారుకు మెయ్యి లీటర్ల మందు కలిపిన ద్రవము	1. లద్దె పురుగు, కాయతొలుచు పురుగు, కాయ తొలుచు పురుగు. 2. పేంకు పురుగులు
కార్బరిల్ (సెవిన్ 50% డబ్ల్యు.పి.)	20 లీటర్ల నీళ్ళలో 50 గ్రాములు	హెక్టారుకు మెయ్యి లీటర్ల మందు కలిపిన ద్రవము	1. లద్దె పురుగు, కాయతొలుచు పురుగు, కాయ తొలుచు పురుగు.
మోనోక్రోటోఫాస్ (సిస్టమిక్) (నువాక్రాన్)	1 మి.లి. 1 లీటరు నీళ్ళలో	హెక్టారుకు మెయ్యి లీటర్ల మందు కలిపిన ద్రవము	లద్దె పురుగు, కాయతొలుచు పురుగు, పేనుబంక, పొలము పురుగు
తయోమిథాక్స్ (సిస్టమిక్) (ఎక్టారా 25% డబ్ల్యు.జి.)	ఒక లీటరు నీటిలో ఒక మిల్లీలీటరు	హెక్టారుకు 500 లీటర్లు	1. పేనుబంక
పోస్ఫామిడాన్ (సిస్టమిక్) (డైమెక్రాన్ 100% ఇసి.)	125 లీటర్ల నీటిలో 30 మిల్లీలీటర్లు	"	"
డైమిథోయేట్ (సిస్టమిక్) (పర్సాథియాన్ 25% ఇసి.)	ఒక లీటరు నీటిలో ఒక మిల్లీ లీటరు	"	1. తెల్లదోమ (మరక తెగులు వ్యాపింపజేసే కీటకం), పేనుబంక
డైమిథోయేట్ (సిస్టమిక్) (రోగార్—30% ఇసి.)	60 లీటర్ల నీటిలో 30 మిల్లీ లీటర్లు	"	1. పేనుబంక
వృక్ష సంబంధమైన (జీవ సంహారక మందులు: కాసుగు పింకి	మొక్కకు 5 గ్రాములు పొట్టన అమిక కలిపి చేయుట	ఎకరానికి 30 కిలోగ్రాములు	1. నేల పెంకు పురుగు, పెంకు పురుగు

విపణివీథి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, డిసెంబరు 23—

బంగారం స్టాండర్డ్	587-50
వెండి (.999)	1,178-00
(.916)	1,170-00

మద్రాసు, డిసెంబరు 23—

బంగారంస్టాండర్డు పదిగ్రాములు	553-00
వెండి కిలో	1,185-00
పదిగ్రాములు	11-95

చక్కెర

మద్రాసు, డిసెంబరు 23—

బండ కిలోల ఎస్టేట్	412-00
	414-00

ధాన్యం

విజయవాడ, డిసెంబరు 23—

మసూరి కొత్తది	92-00
అక్కుపట్టు కొత్తది	82-00
వియ్యూరు మసూరి	185-00
అక్కుపట్టు పాతది	155-00

గుడివాడ, డిసెంబరు 23—

మసూరి ధాన్యం	90-00
అక్కుపట్టు	82-00

అపరాలు

మినుములు క్వింటాల్	185-00
పెసలు	190-00
పెసలు	138-00
కందులు	140-00
ధనియాలు	570-00

బెల్లం

అనకాపల్లిలో ఒకరకం	150-50
మూడవ రకం	130-50

నూనె

వెరుసెనగ నూనె	585-00

కోవలంలో మూడుగదులతో నిర్మించిన పైపోస్టాఫీసు హోటల్ వచ్చేవారం నుంచి పనిచేయగలదని కేరళ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ కె. పి. కె. మీనన్ 21వ తేదీన కొచ్చినలో చెప్పారు.

వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్మా, ఒళ్ళు బలహీనత నిపుణులు.

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి. (ఇండి) ఎస్. ఎం. పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. కామర, కొల్లి, తెల్లమచ్చలు, మేహమచ్చలు, నవాచేహం, లస్మా, దగ్గు, కొమ్ము పడికం, బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి. కన్‌సల్టింగ్‌ఫీజు రు. 5/— స్వయంగా కలుసుకోలేనివారు వి. పి. పి. ద్వారా మందులు పొందవచ్చును.

సంప్రదించు వేళలు : ఉ॥ 8-00 నుండి 12-00, సా॥ 2-00 నుండి 4-00వరకు

ప్రతి నెల
24 గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25 నెల్లూరు—శ్రీ కోమల లాడ్జి, బె. జి. పేట.
26 తిరుపతి—హోటల్ భీమాస్, రెల్వే స్టేషన్ దగ్గర.
27 మద్రాస్—ఉడ్‌లాండ్స్ హోటల్, రాయపేట.

KARTHIKEYA VAIDYASALAI, PALANI-624601, Tamilnadu.

సిల్వర్ ప్రిన్స్

చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని శుభ్రమైన క్షౌరాలను
సమకూర్చే బ్లేడ్

సిల్వర్ ప్రిన్స్
క్షౌరం చేసుకొన్న ప్రతివారి ఆనందానుభూతినిచ్చేందుకు

పండుగ సదుపాయం!
30 పై. తగ్గింపు

సిల్వర్ ప్రిన్స్ రెండు ప్యాక్‌లను కొన్నప్పుడు

ఈ కూపన్ విలువ 30 పైసలు. మీరు సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్‌లెస్ బ్లేడ్ 2 ప్యాక్‌లను కొన్నప్పుడు, మీ డీలర్ మీనుండి వాటి మామూలు ధర కన్న 30 పై. తక్కువ తీసుకొంటాడు. స్టూడెంట్సు కూపనుల మాత్రమే చెలుతాయి

డీలర్‌గారికి ఓ మాట,
దయచేసి ఈ కూపన్‌ను అందుకొని సిల్వర్ ప్రిన్స్ 2 ప్యాకెట్లను వాటి ధరలో 30 పై. తగ్గింపు అమ్మండి. మా అనుమతి పొందిన డీలరే ఈ కూపన్లకు రొమ్మును దాకికొంద మీకదే ఇతర కన్సులను కలిపి మీరు తిరిగి చెల్లిస్తారు.
మార్కెటింగ్ మేనేజర్,
మల్‌హోత్రా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ సదుపాయం 31-1-1976 వరకే అమలులో ఉంటుంది.

30పై. విలువగల సిల్వర్ ప్రిన్స్ కూపన్.

* బ్లేడ్ యొక్క గరిష్ట ధర 24 పైసలన్నులు మరియు డ్యూటీలు మినహాయింపు. Grant.7 TL

కర్ణాటక మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 159 పరుగులు

విశాఖలో జరుగుతున్న రంజీట్రోఫీ పోటీలో రెండవరోజులంచ్‌స్కోరు: ఆంధ్ర 231కి ఆలౌట్

విశాఖపట్టణం, డిసెంబరు 23—ఆంధ్ర, కర్ణాటకల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ పోటీలో రెండవరోజు లంచ్ విరామ సమయానికి కర్ణాటకజట్టు నాలుగు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. సుధాకరరావు 16, రమేష్ నున్న పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

సంజయ్‌దేశాయ్ 74, విశ్వనాథ్ 30 పరుగులకు ఔటయ్యారు.

ఆంధ్ర 231కి ఆలౌట్

విశాఖపట్టణం, డిసెంబరు 23—ఆంధ్ర—కర్ణాటక జట్లమధ్య విస్తు ఇక్కడ ప్రారంభమైన రంజీట్రోఫీ పోటీ మొదటిరోజు ఆట ముగిసేసరికి కర్ణాటక జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 41 పరుగులు చేసింది.

సంజయ్ దేశాయ్ 16, విశ్వనాథ్ ఏడు పరుగులతో బ్యాట్ చేస్తున్నారు.

అంతకుముందు ఆంధ్ర జట్టు తొలిటి విరామ సమయం తరువాత 25 నిముషాలకు 231 పరుగుల స్కోరుతో అవుట్ అయింది.

ఆంధ్రజట్టు కెప్టెన్ ఆర్. వి. వి. వి. ప్రసాద్ టాస్ గెల్చి బ్యాటింగ్ ప్రారంభించారు.

శ్రీధర్, వి. రామ్ ప్రసాద్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా ఇన్నింగ్స్‌ప్రారంభించారు కర్ణాటక జట్టుతో జయప్రకాశ్ రోజర్ బెన్నీ బౌలింగ్ ప్రారంభించారు. బెన్నీ బౌలింగ్ శ్రీధర్ కొట్టిన బంతిని సుధాకరరావు క్యాచ్ పట్టి చేయడంతో ఆటలో ఉత్తేజకరమైన లక్షణాలు లేనట్లు కన్పించింది. తరువాత శ్రీధర్ బెన్నీ బంతిని కొట్టి నాల్గు పరుగులు తీసుకొన్నారు.

అయితే బ్రిజేష్ పటేల్ బౌండరీలైన్ దగ్గరనుంచి బంతిని బలంగా విసరివేయడంలో అది ఓవరు త్రోకావడంవల్ల మరొక పరుగు వచ్చింది.

లంచ్ వరకు ఆట నత్తనడక నడచింది స్కోరు 16 పరుగులవద్ద వుండగా మొదటి వికెట్ రామ్‌ప్రసాద్ అవుటయ్యాడు.

బ్యాట్స్‌మన్ కు చికాకు కల్పించే విధంగా కర్ణాటక కెప్టెను ప్రసన్న తరచుగా బౌలర్లను మార్చారు. రెండవ వికెట్ శ్రీధర్. 19 పరుగుల స్కోరుచేసి అవుటయ్యారు.

లంచ్ తరువాత ఆంధ్ర బ్యాట్స్‌మన్ మంచి వేగంతో ఆడారు. రవికుమార్, చంద్రశేఖరరావుల మధ్య పార్టనర్‌షిప్ ఆటలో బాగా ఉత్తేజకరంగావుంది లంచ్ వేళకు 5 వికెట్ల నష్టానికి 87 పరుగులతో వున్న స్కోరును వారిరువురు కలసి 178 వరకు తీసుకొని వెళ్ళారు.

ఈ పార్టనర్‌షిప్‌ను ఛేదించడానికి చంద్రశేఖర్, ప్రసన్న ఎంతో ప్రయత్నించారు. చివరకు రవికుమార్‌ను చంద్రశేఖర్ చక్కని స్లిప్‌లో అవుటి చేశాడు రవికుమార్ 53 పరుగులకు అవుటయ్యారు.

మొత్తం మీద ఆంధ్రజట్టు 67 నిముషాలలో 150 పరుగులు చేసింది.

ఆంధ్ర జట్టు కెప్టెన్ ప్రసాద్ చంద్రశేఖర్ బౌలింగ్‌లో అవుటయ్యారు

ప్రసన్న బౌలింగ్‌లో చంద్రశేఖర్ పైకొట్టిన బంతిని బ్రిజేష్ పటేల్ స్టంప్ చేశారు చంద్రశేఖరరావు 75 పరుగులు చేశారు.

చంద్రశేఖరరావు 75 పరుగులు చేయడానికి 188 నిముషాలు పట్టింది. చంద్రశేఖరరావు తరువాత హెచ్. రామ్‌ప్రసాద్ చంద్రశేఖర్ బౌలింగ్‌లో అవుటయ్యారు. ఆరు పరుగులు మాత్రమే చేశారు.

లేనీటి విరామ సమయానికి ఆంధ్రజట్టు 7 వికెట్ల నష్టానికి 216 పరుగులుచేసింది.

ఆట ఇక 40 నిముషాలకు ఆయిపోతుందని ఆంధ్ర జట్టులోని పాటరు 16 పరుగులతో రనౌటయ్యాడు. వర్మ 16 పరుగులతో నాటౌట్‌గా మిగిలాడు.

కర్ణాటక జట్టు ఇన్నింగ్స్ ప్రారంభించింది. హెచ్. రామ్‌ప్రసాద్, చంద్రశేఖరరావు బౌలింగ్ ప్రారంభించారు.

రొజర్ బెన్నీ 12 పరుగులకు చంద్రశేఖరరావు చేతిలో అవుటయ్యాడు. ఆంధ్ర జట్టు మొత్తంమీద 18 ఓవర్లు వేసింది.

మద్రాసులో రంజీట్రోఫీ పోటీ డ్రాగా ముగింపు

హైదరాబాద్ జట్టు అయిదు పాయింట్స్ కైవసం

మద్రాసు, డిసెంబరు 23—హైదరాబాద్, తమిళనాడు మధ్య మూడు రోజుల పాటు ఇక్కడ జరిగిన దక్షిణ మండలం రంజీట్రోఫీ పోటీలు విన్నటితో డ్రాగా ముగిసినాయి.

మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యతవల్ల హైదరాబాద్ జట్టుకు అయిదు పాయింట్లు లభించాయి. మొత్తం 22 పాయింట్లు వచ్చాయి

తమిళనాడు జట్టులోని మైకేల్ దాల్మియా చేసిన 78 పరుగులు, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ కృష్ణస్వామి చేసిన 70 పరుగులు తమిళనాడు జట్టు ఆటను డ్రాచేయడానికి ఎంతగానో దోహదం చేసింది.

తమిళనాడు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 207 పరుగులకు ఆలౌట్ అయి 215 పరుగుల లోటాతో ఫాలో ఆన్ అయింది.

ఆట ముగిసే సరికి తమిళనాడు వాళ్లు వికెట్ నష్టానికి 219 పరుగులు చేసింది.

కడపటి స్కోరు హైదరాబాద్ 422 తమిళనాడు 207. నాల్గు వికెట్లకు 219.

విదేశీ పర్యటన చేసే భారత క్రికెట్ జట్టులో సుధాకరరావుకు స్థానం

17 మంది పేర్లు ప్రకటన

బొంబాయి, డిసెంబరు 23—వచ్చే సంవత్సరం ఆస్ట్రేలియా వెస్టిండీస్‌లో పర్యటించే భారత క్రికెట్ జట్టులోని క్రీడాకారుల పేర్లను క్రికెట్ కంట్రోల్ బోర్డు నిన్న ప్రకటించింది.

బేడీ (కెప్టెన్), గవాస్కర్ (వైస్ కెప్టెన్) వెంకటరాఘవన్, విశ్వనాథ్, చంద్రశేఖర్, ప్రసన్న, బ్రిజేష్ పటేల్, కీర్మాని సుధాకరరావు సోల్కార్, వెంగాసర్కార్, మదన్‌లాల్, సురేంద్ర అమరనాథ్, మొహిందర్ అమరనాథ్, అంశుమాన్ గైక్వాడ్, పార్థసారథి శర్మ, కృష్ణమూర్తి.

ఈ జట్టులో సుధాకరరావుకు స్థానం కల్పించడం, గవాస్కర్‌తో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా పార్థసారథి శర్మను విస్మరించడం ఆశ్చర్యకరమని నిపుణులు భావిస్తున్నారు.

క్రికెట్ సన్నిహితవర్గాలు వెంకటరాఘవన్‌ను వైస్ కెప్టెన్‌గా నిర్ణయించడం రవి అనుకొన్నారు.

ఎన్నిక చేసిన జట్టులో ముగ్గురు ఆల్‌రౌండరు వున్నారు. వీరంతా మీడియం పేస్ బౌలింగ్ చేస్తారు. అందరు అధారపడతగిన బ్యాట్స్‌మన్.

ఆశోక్ మన్‌కడ్, వర్సావా, గోపాల్ బోస్, కర్సన్ ఘావ్రిలను వదిలివేసినందుకు పలువురు విస్మయం ప్రకటించారు.

సెలక్షన్ కమిటీ రెండున్నర గంటల పాటు చర్చలజరిపి జట్టునుసిద్ధంచేసింది

గోవింద్ (వైస్ చైర్మన్), రాకీసింగ్, వంకట్‌రాయ్, ఎయిమ్మెహ్ హైదరాబాదు కెప్టెన్ బేడీ, మేనేజర్ ఇందుగారి జట్టు ఎన్నికలో తోడ్పడ్డారు.

కబాడీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆంధ్రజట్లు టాటానగర్‌కు పయనం

విజయవాడ, డిసెంబరు 23—ఈనెల 24వ తేదీనుంచి 28వ తేదీ వరకు టాటానగరులో జరిగే జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆంధ్రరాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ మూడు కబడ్డీ క్రీడాకారుల జట్టును పంపుతున్నట్లు సంఘ కార్యదర్శి శ్రీ జి. ప్రభాకరరావు ప్రకటనలో తెలిపారు.

డ్రగ్ లైసెన్సుల రిన్యూవల్

మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 23—నుందుల ఉత్పత్తి అమ్మకాలకోసం జారీ చేసిన ఈ నెల 30తో రద్దయ్యే లైసెన్సులను "రిన్యూవల్" చేయించుకోవడం కోసం 31వ తేదీలోగా దరఖాస్తు చేయాలని డ్రగ్ కంట్రోలర్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు ఒక ప్రకటనలో తెలిపారు

31వ తేదీలోగా రిన్యూవల్‌కు దరఖాస్తు చేయలేనివారు ఆ తర్వాత ప్రతి నెలవిడ్డీతో పెనాల్టీలో రిన్యూవల్ చేయించుకొనవలసి వుంటుంది. లేని పక్షంలో వారిని ప్రాసిక్యూట్ చేయడం జరుగుతుంది.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao Resident Editor Nandury Ramamohana Rao.

ఆకాశవాణి

గురువారం, డిసెంబరు 25

విజయవాడ

ఉ॥ 8.30 గుంటూపల్లి విఠల్ దాసు : నాదస్వరం. మ॥ 11.45 చిత్రతరంగిణి. 12.05 మధురై మణి అయ్యర్ : గానం. 12.40 క్రిస్టమస్ పండర్భంగా బి. మోసెస్ ప్రభాకర్ సమర్పించు కదంబ కార్యక్రమం. 2.10 గుంటూపల్లి ఓలేటి దాసు : నాదస్వరం. 6.30 రాజాదిరాజు—నాటిక 2వ భాగం. సమర్పణ : బ్యాడ్మింటన్ కన్వెన్షన్—ఆకివీడు. సా॥ 7.15 సూక్ష్మ పోటీకి సిద్ధార్థులు 4వ పాఠం నిర్వహణ : డాక్టరు టి. వి. సుబ్బారావు. 8.00 దూత వాక్యం—నాటిక. రచన : డాక్టరు వి. వి. ఎల్. నరసింహారావు. 8.15 విశ్వీయానం—వాద్య గోష్ఠితో. గాయక బృందంతో సమర్పించు సంగీత రచన. కూర్పు. సమర్పణ : రజని. నిర్వహణ : ఓలేటి. 8.35 క్రిస్టమస్ గీతాలు.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6.40 సుభాషితాలు : దుటుంబ శాస్త్రి. మ॥ 12.05 రాజలక్ష్మి నరసింహన్ : గానం. 1.00 చిత్రసీమ. 1.30 నేడు నాటిన విత్తు—రేపు ఇచ్చును పలము : రూపకం సమర్పణ : కృష్ణ కుమారి ఎస్. రావు. సా॥ 6.30 సత్యం పద—ధర్మం చెర : సీరియల్ నాటిక. 7.15 హెచ్చు వంటలు పొందాలంటే రైతు శిక్షణ అవసరమే : పరిచయం.

హైదరాబాద్—బి

ఉ॥ 7.05 ఎస్. రమాదేవి : గానం. 9.00 గుల్లాం ముస్తఫా ఖాన్ : భ్యాల్, హీరాదేవి మిశ్రా : ఠుమ్రి. మ॥ 2.30 ఫ్రీడమ్ సేవ్ జోషి : గానం. 2.50 మగడు సంగీత్ : విద్యానాథ్ సేఠ్, ఎస్. డి. బతీష్, శాంతి మాథుర్. సా॥ 6.10 ఎస్. ఆర్. మణి, జి. విజయబాల : గానం. 7.05 పల్లెపట్టు : చేగూడు యువజన మండలిసభ్యుల సమర్పణ. 8.35 సుగమ సంగీత్ : అశాలోన్లే, సుధా మల్హోత్రా. 9.00 రామ్ నారాయణ్ : సారంగి.

విశాఖపట్టణము

ఉ॥ 7.30 వి. ఎ. రామన్. వి. వి. లక్ష్మణన్. గానం. మ॥ 12.05 మధు మంజరి.

కడప

ఉ॥ 6.40 సుభాషితాలు : వాల్మన్ అర్మయ్య. 7.45 ఎళవి విజయలక్ష్మి—భూలమంగళం సోదరీమణులు : గానం. 8.20 డి. ఎళుపతి : గానం. సా॥ 7.15 చిన్న. నిమ్మ తోటల్లో ఎదుపులు—పప్పు రక్షణ : చర్చ. పాల్గొనువారు : ఆర్. నరసింహారావు పులివెందుల కర్షకుడు, ప్రొద్దుటూరు కర్షకుడు. నిర్వహణ : ఇ. ఎల్. నారాయణ. 7.45 మధుర స్మృతి.

మద్రాస్—బి

మ॥ 12.40 పాశ్చాత్య సంగీతం 1.30 ఎన్నుపటు : కదంబ కార్యక్రమం. సమర్పణ : జి. లలిత

రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

విజయవాడ, డిసెంబరు 23—23వ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీలు వచ్చేనెల 18వ తేదీన ప్రకాశంజిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం ఆధ్వర్యాన చీరాలలో జరుగుతాయని రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ సిహెచ్. శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

దాసరి నారాయణరావు

భార్యఅంటే నాదృష్టిలో పిల్లల్ని కనే యంత్రం! భర్తకు కావలసినవన్నీ సమకూర్చే ఒక ఆయా! మిచ్చి బాదస్తులతో మూడ నమ్మకాలతో ఒకమూలకూర్చునే మనిషమ్మ! మగాడి సరదాలు తీర్చడానికి వేరే ఆడవాళ్లు ఉన్నారు! అది భార్యలకు చేతకాదు!



చూడండి!
శ్రీరామతారకరామ్స్ సమర్పించు
శ్రీలక్ష్మీవరలింగాల్ నిర్మించిన
స్త్రీధనం-నరకం
నిర్మాతలు: మావుళ్ళయ్య, భాస్కరరావు
రఘురామ (తారకరామ) సీతారామ (శ్రీతారకరామ), నవభారత్
THARAKARAMA

నాడే సాంఘిక విప్లవాన్ని ప్రభావించిన ఉద్దండ కవిగారు

వేములవాడ
భీమకవి
చూడండి!

అవసరాలను మించకుండా తీసుకుంటే తప్పులేదు
ఊరకాబ్బీ మూటకట్టుకొన్నే అదేదొంగతనం

రేపే ఉదయం ఆటతో విడుదల!

విజయవాడ.....శ్రీలక్ష్మి టాకీస్
గుంటూరు.....లిబర్టీ
పైజాగ్.....రాజేశ్వరీకళామందిర్
నెల్లూరు.....శేషమహల్
రాజమండ్రి.....జయశ్రీ
కాకినాడ.....వెంకటేశ్వర
తెనాలి.....స్వరాజ్య
ఏలూరు.....అంబికా ఎక్స్‌క్లూసివ్
కర్నూలు.....శ్రీరామ్ A/c 70MM
కడప.....రామతీయ ఎక్స్‌క్లూసివ్

కిష్ణకిషోర్ టాకీస్ — మచిలీపట్నం

రేపే ఉదయం ఆటతో విడుదల!

విజయవాడ...ఊర్వశి 70.M.M A.C
పైజాగ్....గోత్ A.C & సంగీత్ A.C
గుంటూరు.....నాజ్ థియేటర్
రాజమండ్రి....అప్సర

రాజ్‌కపూర్స్ సూపర్‌హిట్

ధరమ్ కరమ్
కలర్

దర్శకత్వం: రణధీర్ కపూర్
సంగీతం: R.D. బర్మన్
శ్రీఫిలింస్
VEEKAY

పద్మశ్రీ శివాజీగణేశన్‌కు కళాప్రపూర్ణ జగ్గయ్య గౌరవాభినందనలు

చిత్రకళావారి...
పెద్దమనిషి
దర్శకత్వం: మాధవన్
నిర్మాత: M.A. రెడ్డి
శ్రీఫిలింస్
VEEKAY
రచన: రాజశ్రీ; సంగీతం: M.S. విశ్వనాథన్; సత్యం

సంక్రాంతి పండుగ సందర్భముగా
ప్రత్యేక రిబేటు
ది. 20-12-75 నుండి 20-1-76 వరకు 15%+5% రిబేటు ఇవ్వబడును.
స్త్రీల సౌందర్యాభివృద్ధికి వలయు అసలైన వెండి జరీతో తయారయిన కంచి పట్టు చీరలు, లంగాలు, చోళీలు
కంచి ధరలకే విజయవాడ బ్రాంచీలో లభించును.
ఆదివారములు, పండుగ రోజులలో కూడా షాపు తెరచియుండును.
కంచి కామాక్షమ్మ పట్టు చీరల తో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
హెడ్డాఫీసు : కంచి, 168-A, గాంధీ రోడ్డు.
బ్రాంచి మసీదీథి, ఏలూరు రోడ్డు, (సోనోవిజన్ పక్కవీథి) విజయవాడ-2
బ్రాంచి : 27, 2వ అగ్రహారం, సేలం-1.
కె. ఎస్. చారి శారదా అధ్యక్షులు. | టి. ఇ. జ్ఞానసుందరం, బి.ఏ: కార్యదర్శి.

OBM-4494A TEL

రేపే
బ్రహ్మాండమైన విడుదల!
ఉదయంఆటతో
అన్నిముఖ్యకేంద్రాల్లో!
బాలీవుడ్‌లో రికార్డులన్నీ తలక్రిందులు చేసిన
అమితాబ్
నటించిన యాక్షన్ చిత్రం!
నిర్మాత సంజీవ్‌కుమార్
షర్మిలాటాగోర్
సంగీతం
కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
నవరంగ్ మూవీస్ నిర్మాణం

ఫకీరా
కలర్